నిష్పక్షపాతంగా నిజాల నిర్భయ వార్తా రూపం
# నేటిధాత్రి
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శుక్రవారం 23-08-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 122 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# రంగంలోకి త్రిబుల్ ఆర్‌లు!

ఆది నుంచి రెడ్డిలకు కంచుకోట.

14 సార్లు ఎన్నికలు జరిగితే 8 సార్లు రెడ్లే గెలిచారు.

ఇప్పుడు ముగ్గురు అదే కోటా!

## ఖైరతాబాద్‌లో రసవత్తరంగా రాజకీయం.

## మూడు పార్టీల నుంచి ముగ్గురు రెడ్డీలు.






ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive



దానం పై వేటు పక్కా?

దానం అనుకున్నది దొక్కటి అయినది ఒక్కటి.

దానం స్థానం భర్తీ ఎవరు చేస్తారు?

ముగ్గురికి పార్టీల పరంగా ఎదురులేదు.

అసమ్మతి రాగాలు అసలే లేవు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నిక పక్కా!

అభ్యర్థుల ఎంపిక జరిగిపోయింది!

- బీఆర్ఎస్ నుంచి మన్నె గోవర్ధన్ రెడ్డి.
- కాంగ్రెస్ నుంచి డాక్టర్. రోహిన్ రెడ్డి
- బీజేపి నుంచి ఇంద్రసేన్ రెడ్డి

రాజకీయం అప్పుడే మొదలైంది.

ఖైరతాబాద్ ను ఎవరు ఏలుతారు?

## ఖైరతాబాద్ కొత్త బాద్‌షా ఎవరు?

ముగ్గురు రెడ్డిల మధ్య రసవత్తరపోరు జరగనుంది.



ఉద్యమ నేపథ్యం మన్నె సొంతం.



మన్నెకు సానుభూతి కలిసొచ్చే అంశమా?



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రోహిన్ రెడ్డికి సాన్నిహిత్యం.



అధికార కాంగ్రెస్ కు అనుకూలమా?



బీజేపిలో పెద్దలందరికీ ఇంద్రసేన్ రెడ్డి ఇష్టం.

ఇంద్రసేనకు బీజేపి బలం సరిపోయేనా!

తెలుగు దేశం, జనసేన ఇంద్రసేన్‌కు తోడు నిలిచేనా!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఆదిపత్య రాజకీయాల కోసం పాకులాడే ఒక నాయకుడి వ్యవహార శైలి వల్ల పార్టీలు ఎన్ని ఇబ్బందులకు గురయ్యాయో...ఆ నాయకుడి మూలంగా రాజకీయాలు ఎలా భ్రష్టుపడుతున్నాయో చెప్పడానికి చక్కని సాక్ష్యం ఖైరతాబాద్

పూర్తి వార్త 14వ పేజీలో

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Friday 23-8-2024 Pages : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 122 Rs 6.00







BIG BREAKING

బిగ్ బ్రేకింగ్






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888





















## Netidhatri Fight On Chitrapuri Now Become Success

# Dismantling Of Row Houses Begain

## Workers are in full josh saying it as victory of 'Netidhatri'

### Now those people looking at the success of 'Netidhatri' with great astonishment

- One by one row houses bring to the ground
- Now the dismantling process started
- This will continue till the last house to fell
- 'Netidhatri' continued its prolonged fight
- Overwhelmed appreciations to 'Netidhatri'
- Now Chitrapuri belong to workers
- Now place for cine hawks in Chitrapuri
- 'Netidhatri' never take rest till workers get full justice
- Now the chine hawks are in full of fear
- Time along with 'Netidhatri' taught a lesson
- Justice occurred after a prolonged struggle
- 'Netidhatri' once again proved its social responsibility
- It didn't care the criticisms during its fight
- It also didn't care the threatening during its struggle
- Without understanding the strength of 'Netidhatri' every one tried to talk against it.
- Justice to workers is the prime goal of 'Netidhatri'
- Residence to workers is the object of 'Netidhatri'
- Till then 'Netidhatri' will not take rest
- 'Netidhatri' aim is to look the happy in the faces of workers

HYDERABAD,NETIDHATHRI:

The dismantling process of row houses in Chitrapuri now began. This is the live proof that final win of justice. 'Netidhatri' relentless struggle to bring justice to workers now started giving fruitful results. Entire this dismantling process is being continued because all of such constructions proved illegal. Since the beginning of this felling down of row houses, cine workers continue to express their gratitude to Netidhatri on telephone. They are praising the efforts of 'Netidhatri'. Since years, only 'Netidhatri' continued its struggle in favour of poor cine workers and against the cine hawks. No other media house concentrated on this issue and showed their indifferent attitude treating it as very small issue.Now the cine workers are telling their congrat ulations to 'Netidhatri' for getting success in its relentless struggle for the cause of justice to them. If this process continues and finally if they get their houses, entire credit goes to 'Netidhatri', said the workers with blissful eyes.

Really speaking all the row houses constructed in 'Chitrapuri' is illegal and since years 'Netidhatri' has been continued its struggle against such buildings. At the beginning some people threatened 'Netidhatri' and warned to face attacks if continue such writings on 'Chitrapuri'. 'Netidhatri' didn't care and never stopped its stories in depth on these illegal occupations and exposed the facts behind them. 'Netidhatri' didn't lose its confidence and continued its struggle in favour of workers.

## Even in late justice occurred

False hood may get success at the beginning but final win will be for justice only. Such win remains permanent and gives full of happy and bliss those who fought against injustice. This is fact that has been shown by 'Netidhatri'. Actually this land allocated by then Chief Minister late Vijayabhaskar Reddy when famous film actor Prabhakar Reddy approached him. In those days entire film industry was in Madras. Once, this city remained as capital for united Madras state in which present Andhra Pradesh was also part of it. Being nearer Andhra region, entire film industry was dominated by Andhra people. There were meagre chances for the actors of Telangana. This region remain distance away from Madras also one of the reasons for the absence of Telangana actors in film industry. In such circumstances actor Prabhakar Reddy thought if film industry shifted from Madras to Hyderabad then Telangana actors and skilled people also get some chances. For this purpose they require shelter. The workers belong to various departments in the film industry residing in Madras. Shootings were being taken up either in Andhra region or in the studios located in Madras. If they shifted to Hyderabad, it will become easy for film industry to shift from Madras. This was the reason behind the efforts of Dr. Prabhakar Reddy. Finally his efforts gave fruitful results in the form of allocation of 69 acres land for cine workers by then Congress Government under the leadership of Kotla Vijaybhaskar Reddy. At that time almost all cine actors who belong to Andhra regions settled in Madras and expressed their reluctance to shift from there to Hyderabad.

## Workers also not shown interest

When this proposal came into limelight, workers had not shown any interest to shift Hyderabad because of fear of losing their income. In such situation Prabhakar Reddy came forward to give some of his own land for the purpose of house sites for workers. Then already government allocated some land for the constructions of cine studios. With the efforts of Prabhakar Reddy fulfilled and finally government allocated 69 acres for house sites of cine workers. Then cine workers formed a society with Rs.50 and Rs.500 membership fee. At that time the eyes of some cine hawks fell on these sits and began their trails to grab some land from this 'Chitrapuri' society. While allocating the land then Government made it clear that, this is only meant for cine workers but not for others. At the same time it also made clear in its issued G.O. that the mode of constructions should by apartments but not individual houses. Then these so called cine elders persuade the concerned officials to get permissions in any manner. Some officials and politicians who were fans for fascinate cine industry either knowingly or unknowingly gave permissions in the name of apartments. The cine hawks deceived the officials by saying G+, G++ and constructed 225 row houses. Since the beginning there was strong opposition on these illegal constructions. Cine workers continued their struggle in silent manner but unfortunately nobody bothered them. All their efforts to prevent those constructions left in vain. Unfortunate thing is that those who exposed themselves to fight in favour of cine workers remain silent after receiving some plots.

## This is only beginning

Since years 'Netidhatri' continued its relentless struggle in favour of cine workers and against the injustice caused to them. Finally now officials started dismantling the row houses. This is only beginning. Chief Minister Revanth Reddy formed 'HYDRA' with the aim to dismantle the illegal constructions and to protect the government and GHMC lands. Now 'HYDRA' entered into field and began its action. Everybody from the bottom to higher official knows well that all these row houses are illegally constructed. Congress party also gave its assurance before elections to solve this problem and cause justice to cine workers. Revanth Reddy also gave assurance to workers to cause justice to them. Now 'HYDERA' formed by the government began its action. Here one thing is important. Simply dismantling some of the row houses is not enough. All row houses should bring down. Till then 'Netidhatri' continue its relentless struggle. Justice for cine workers is the main aim of 'Netidhatri'.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం

శుక్రవారం 23-08-2024 పేజీలు : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 122 రూ॥ 6.00


## ఎస్సీ వర్గీకరణను అమలు చేయండి

### సీఎం రేవంత్‌ను కోరిన మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగానలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. సుప్రీం తీర్పు వచ్చిన దరిమిలా సిఎం గతంలోనే హామీ ఇచ్చినందున తోణం ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నివాసం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిసారు. మందకృష్ణతో పాటు ముఖ్యమంత్రిని మంత్రి దామోదర రాజనరసింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,మాజీ ఎంపీ పసునూరి దయాకర్, తదితరులు ఉన్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి సీఎం సానుకూలత వ్యక్తం చేశారు.



## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

### డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్-2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.






# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

- అప్పులకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం
- దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.
- పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ
- ఈడికార్యాలయం ముందు ధర్నాలో సీఎం రేవంత్
- బీఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన
- అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ

**హైదరాబాద్,నేటిధాత్రి:** అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ

7 లో

## ఆదాని మెగా కుంభకోణం పై విచారణ



- జెపిసితో విచారణ జరిపించాలి
- సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలి
- మంత్రి కోమటిరెడ్డి డిమాండ్
- గన్‌పార్క్ నుంచి ఇడి ఆఫీస్ వరకు ర్యాలీ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

7 లో

## స్వామీ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు

### యాదాద్రిలో పూజలు చేసిన హరీష్ రావు



**యాదగిరిగుట్ట,నేటిధాత్రి:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు

7 లో



## ఈడి ముందు కాంగ్రెస్ ధర్నా విజయవంతం

- మోడీ తీరుతో ఆదానీ ఆస్తులు రెట్టింపు
- మండిపడ్డ తెలంగాణ మంత్రులు

**హైదరాబాద్,నేటిధాత్రి:** హైదరాబాద్ నగరంలోని ఈడీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ చేపట్టిన ధర్నా

7 లో

# రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరుబాట.. ధర్నాలతో దద్దరిల్లిన తెలంగాణ



- రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట
- రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనలు
- గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది
- చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కేటీఆర్ సవాల్

7 లో




- రుణమాఫీపై నిజస్వరూపం బయటపడింది
- రేవంత్ మోసం..కాంగ్రెస్ పాపంలా మాఫీ
- ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదు
- జనగామ ధర్నాలో హరీష్ రావు విమర్శలు



- బీఆర్ఎస్ హయాంలో రైతులకు సమస్యలు లేవు
- కాంగ్రెస్ రాగానే అన్నీ సమస్యలే
- రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేదు
- పాలమూరులో శ్రీనివాసగౌడ్, వనపర్తిలో నిరంజన్ ధర్నా

7 లో



## బేషరతుగా రైతు రుణమాఫీ జరగాలి

- రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ మాటలు
- చేర్యాలలో ధర్నాకు దిగిన ఎమ్మెల్యే పల్లా

7 లో



## బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక సంక్షోభం

- కాంగ్రెస్ అందులోంచి బయటపడలేకపోతోంది
- సీపీఐ కార్యదర్శి కూనంనేని వెల్లడి

**హనుమకొండ,నేటిధాత్రి:** బీఆర్ఎస్ సృష్టించిన సంకోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ.. చైతన్య వంతంగా పార్టీని బలోపేతం చేయడానికి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 25 నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన సంకోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని అన్నారు. రుణమాఫీ వంద శాతం అమలు కాలేదని ప్రజల నుంచి వినిపిస్తుందని చెప్పారు. ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకోవద్దని కోరుకుంటున్నామని అన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శించారు. బీజేపీని నిలువరించడంతో పాటు సీపీఐ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనా సాగని పక్షంలో పోరాటం చేస్తామని అన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల పరస్పర రాళ్ళ డాడి



- తిరుమలగిరిలో ఉద్రిక్తత పరిస్థితి
- ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు

7 లో

## కాంగ్రెస్ నాటకం, రుణమాఫీ బూటకం

### ఎన్నికల ముందు ఒకమాట.. ఎన్నికల తరువాత ఒక మాట మాట్లడుతున్న సీఎం రేవంత్ : ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్,నేటిధాత్రి:** రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడుతుందని.. రైతులకు రుణమాఫీ చేశామని బూటకపు మాటలు మాట్లాడుతు న్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఫైర్ అయ్యారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మానుకోట జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఒకమాట.. ఎన్నికల తరువాత ఒక మాట మాట్లాడుతున్నారని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ కోసం రూ.45వేల కోట్లు అని చెప్పి ఇప్పుడు కేవలం రూ.17వేల కోట్లే మాఫీ చేసి, మిగిలిన చాలమంది రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మాట్లాడుతు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు రైతులకు మాటిచ్చారు.అన్న ప్రకారం రైతులందరికి రుణమాఫీ చేయని సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా రైతులకు బహిరంగ క్షమాపణ




చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీరెల్లి భరత్‌కుమార్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
23-08-2024 శుక్రవారం

# నిరుపేద వధువు వివాహానికి పుస్తె, మెట్టలు బహుకరణ

**నిజాంపేట, నేటిధాత్రి :**
నిజాంపేట మండల పరిధిలోని జద్చేర్వు తండా గ్రామానికి చెందిన పత్తి నాయక్, బుజ్జి కుమార్తె గంగోత్రి వివాహానికి సంఘ సేవకులు మోహన్ నాయక్ పూస్తె మెట్టెలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సాయం చెయ్యడమే తమ లక్ష్యం అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే భావన తో ముందుకు వెళ్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో రాజు ,గేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డుకు మోక్షం ఎప్పుడు..?

## చల్మెడ - నస్కల్ రోడ్డు గుంతల మయం.



- రోడ్డు కొట్టుకపోయిన స్పందించని అధికారులు
- కొత్త ప్రభుత్వంలోనైనా సమస్య తొలిగేనా..!
- బీజేపీ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్.

**నిజాంపేట, నేటిధాత్రి :**
'అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని'అన్న చందంగా మారింది ఆ రహదారి దుస్థితి. ఏడాది క్రితమే నిధులొచ్చినా.. పనులు ముందుకు సాగని ధైన్య స్థితి. రెండున్నర దశాబ్దాల క్రితం మారుమూల పల్లెలు కలుపుతూ మండల పరిధి చల్మెడ ,నందగోకుల్, నస్కల్, రాంపూర్ వరకు బీటీ రహదారి నిర్మించారు.అయితే కొన్నాళ్లుగా18 కిలో మీటర్ల మేర రోడ్డు ధ్వంసమైంది.దీంతో వాహన చోదకులకు, రైతులకు నరకం చూపుతోంది. దీంతో రోడ్డు ఆటంకంగా మారిన గ్రామాల ప్రజలు పలుమార్లు గత ప్రభుత్వంపై నిరసన గళం విప్పారు. అద్వాన్నపు రోడ్డుకు నిధులు ఇవ్వాల్సిందిగా పాదయాత్ర లాంటి ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో గత ఏడాది ఈ రోడ్డు పునర్నిర్మానానికి 12 కోట్లు విడుదలయ్యాయి. అయితే సదరు కాంట్రాక్టర్ నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు తవ్వి కంకర వేసి వదిలేశారు. ప్రభుత్వం నుంచి బిల్లులు రానందున రహదారి పనులు 'ఆదిలోనే హంస పాదు'అన్న విధంగా మారాయి.ఇదిలా ఉంటే 8 మాసాల క్రింద ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం తోనైనా ఈ రోడ్డు మోక్షం కలిగేనా..!!

### ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోరా..

రోడ్డు బాగు చేయాలని నిరసనలు చేపడితే చివరకు పనులు ప్రారంభించి పది నెలలు గడిచినా ఇప్పటివరకు పురోగతి లేదు. కంకర వేసి రోడ్డును మధ్యలోనే వదిలిపెట్టారు ఎవరైనా ప్రాణాలు కోల్పోతే గాని పట్టించుకోరా అని ప్రశ్నించారు..



# వయనాడ్ వరద బాధితుల కోసం సీపీఐ పార్టీ విరాళాల సేకరణ

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి :**
రామకృష్ణాపూర్ పట్టణ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులకు అర్థిక సహాయం చేసేందుకు విరాళాల సేకరణ చేపట్టారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్, బీ జోన్ సెంటర్ వ్యాపారస్తుల నుండి విరాళాలు సేకరించినట్లు సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సంధర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్‌లు మట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వచ్చిన వరదల కారణంగా చాలా మంది నిరాశ్రయులు అయ్యారని,వారిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మానవత్వంతో ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో విరాళాలు సేకరించడం జరిగిందని, విరాళాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పౌల్, సంపత్,సాంబయ్య, ఎరవెన రవీందర్, రాయలింగు, సత్తన్న, రాములు,రాజన్న,గురవయ్య, మొండి,శంకర్,మల్లరెడ్డీ, గంగాధరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# నందిగామలో మండల స్థాయి క్రీడా పోటీలు

## జిల్లా విద్యాధికారి రాధాకిషన్




**నిజాంపేట, నేటిధాత్రి :**
క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తా యని జిల్లా విద్యాధికారి రాధకిషన్ గురువారం అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గల గుడ్ షెఫర్డ్ స్కూల్ లో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయి క్రీడ పోటీలు రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి, జిల్లాస్థాయిలో గెలుపొందిన వారి ని రాష్ట్రాల స్థాయిలకు ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని శరీర దారుఢ్యన్నీ పెంపొందించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని గ్రామాల ప్రధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి, నేటిధాత్రి :**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి మనుగడకు మొక్కలు చాలా అవసరమని అన్నారు. మొక్కల ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరు తమ, తమ జీవితంలో జరిగే శుభకార్యాలకు గుర్తుగా తప్పకుండా ఒక మొక్కను నాటాలని సూచించారు. మొక్కలు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయని మొక్కల ఆవశ్యకతకు తెలియచేసేందుకే నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐడిఓసి కార్యాలయ ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీవో నరేష్, అదనపు డిఆర్డీవో వసుమతి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీల తలరాతలు మారాలంటే బీసీల కులగణన చేపట్టాలి

## -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
బీసీల తలరాతలు మారాలంటే కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణనలో..బీసీల కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే బీసీ కులగణన చేపట్టాలని, ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై వివక్షత చూపుతున్నాయన్నారు. ఓబీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఆయన వివరించారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటికీ బీసీ కులగణన జరపలేదన్నారు. భారతదేశాన్ని పాలించిన తెల్లదొరలు ఓబీసీ గణన చేశారే తప్ప..స్వతంత్ర భారతదేశంలో బీసీ కులగణనకు నోచుకోలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఫలితంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన అనేకమంది ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేస్తామని మాట ఇచ్చి..కేబినెట్ లో తీర్మానం చేసిందే తప్ప ఇప్పటివరకు కార్యాచరణ చేపట్టలేదన్నారు. బీసీ కులగణన చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దన్నారు. బీసీలందరి తలరాతలు మారాలంటే తప్పనిసరిగా కేంద్రంలో జనగణనలో ఓబీసీ కులగణన, రాష్ట్రంలో కులగణన చేపట్టాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి మీకు రైతుల ఆందోళనలు కనపడతలేవా

- ఇదేనా రుణమాఫీ మీద మీచిత్తశుద్ధి
- ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోసగిస్తారా - వీర్ల



**రామడుగు, నేటిధాత్రి :**
రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో రోడ్డుపై రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు చేశారు. ఆందోళన చేస్తున్న రైతులను బిఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకొని అక్కడి నుంచి పంపించి వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిందని వెంకటేశ్వరరావు మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని ఈసందర్భంగా హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ఆరోపించారు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ మార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, కలిగేటి లక్ష్మణ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్ రెడ్డి, జిల్లా రైతుబంధు సభ్యులు వీర్ల సంజీవరావు, మాజీ సర్పంచులు పంజాల జగన్ మోహన్ గౌడ్ , వీర్ల రవీందర్రావు, చాడ చంద్రశేఖర్ రెడ్డి, దాసరి రాజేందర్ రెడ్డి, ఒంటెల వెంకటరమణరెడ్డి, చంద్రారెడ్డి, జవ్వాజి శేఖర్, గుండి ప్రవీణ్, సైండ్ల కరుణాకర్, ఎడవెల్లి మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ పూడూరు మల్లేశం, మాజీ ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువువరులను ఆశీర్వవదించిన కూరపాటి రవీందర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:** కొత్తగూడెం మున్సిపాలిటీ.ఐఎంఏ హాల్ నందు జరిగిన రామ్ కిషన్ సంతోష్ ద్వితీయ పుత్రిక గాయత్రి మహేష్ పెళ్లి సందడిలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ కుటుంబంతో పాల్గొని కొత్తజంటను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ నాయకులు రామ్ కిషన్ సంతోష్ బుల్లి దామర్ల మహేష్ సుధా నాగరాజు కూరపాటి భూపతి తదితరులు పాల్గొన్నారు.

# డా. మౌమితకు నివాళి



**కొత్తగూడ, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని మొండ్రాయిగూడెం గ్రామానికి చెందిన స్నేహశిలా మహిళా సంగం వివో ఆధ్వర్యంలో కలకత్త లోని డా "మౌమిత మీద జరిగిన లైంగిక దాడి చేసి చంపిన వారిని వెంటనే శిక్షించి వారి కుటుంబానికి తగిన న్యాయం చేసి మహిళల కోసం ప్రత్యేక రక్షణ కల్పించి దేశ రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు గ్రామీణ పట్టణ మహిళలకు స్వాగ్రామంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంగారి నరేష్ సిఏ కుమారస్వామీ మాజీ సర్పంచ్ బంగారి బారతి కిషన్ రావ్.మాజీ ఎంపీటీసీ బంగారి నారాయణ గ్రామ దొర పటేల్లు బంగారి కృష్ణయ్య బొర్రయ్య సూరయ్య బిక్షం యాకేందర్ మహిళా సంఘాలు ఉద్యోగులు రైతులు యువ క్రాంతి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనలో అన్నదాతలు..

- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న రైతన్నలు..
- రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండ..
- మండల పార్టీ అధ్యక్షులు మాడెమోని నర్సింలు..







**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కల్లిబొల్లి మాటలతో రైతులను/ ప్రజలను మోసం చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు అన్నారు.. జడ్చర్ల నియోజకవర్గం లోని నవాబుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ / జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఆదేశాలనుసారం నవాబుపేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.. అనంతరం ర్యాలీగా వెల్లి నవాబుపేట తాసిల్దార్‌కి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కొరకు మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆగస్టు 15 లోపే రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు 30% రైతులకు మాత్రమే రుణమాఫీ అందజేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.. రెండు లక్షల రుణమాఫీలో లేనిపోని అడ్డగోలు నిబంధనలు పెట్టి ఇంకా రాష్ట్రంలో 70 శాతం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ నోచుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసిబి, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దాదాపు తొమ్మిది నెలలు గడుస్తున్న ఇంతవరకు రైతుబంధు ఊసే లేదన్నారు.రైతులకు కానీ రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు నాయకులకు కావడం సర్వత్ర నిర్చనీయాంశమవుతుందన్నారు.. పేదోడికి కావాల్సిన రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు, అసెంబ్లీ స్పీకర్ కు కావడం సిగ్గుచేటు అన్నారు.. రైతు భరోసా కింద 15000 రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అకౌంట్లో ?10 రూపాయలు కూడా వేయడం లేదన్నారు.. రైతుబంధును సీరియల్ లాగా ఎంతకాలం సాగదీస్తారని మండిపడ్డారు..
కార్ కొండా ఎక్స్ ఎంపిటిసి పరిగి గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం యాది మరిచారని, 8 నెలలైనా పెన్షన్ దారులకు 4000 రూపాయలు ఎందుకు పెంచలేదని అన్నారు.. దళిత బంధు పథకాన్ని అర్ధాంతరంగా ఎందుకు నిలిపివేశారని, అంబేద్కర్ అభయహస్తం పథకం అడ్రస్ లేకుండా ఎందుకు చేశారని అన్నారు. చిన్న లోపాన్ని భూతద్దంలో పెట్టి కెసిఆర్ కుటుంబం పై విమర్శలు ఎందుకు చేస్తున్నారని మండి పడ్డారు. పల్లెలు పట్టణాల్లో నిరంతర విద్యుత్ సరపరకు ఎందుకు పాతరేశారని, నాణ్యతలేని కరెంటు వల్ల కాలిపోతున్న మోటార్లకు బాద్యులు ఎవరని అన్నారు. మిషన్ భగీరథను మూలన పడేసి మళ్లీ వాటర్ ట్యాంకర్ల రాజ్యమేలుతుందని, ఫ్రీ బస్సు అని ఆశపెట్టి మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చాలిసాలని బస్సులతో ప్రజలను ఇబ్బందులకు గురి పెడుతున్నారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.. పదేళ్లు సంతోషంగా ఉన్న నేతన్నల జీవితాలను ఎందుకు ఆగం చేస్తున్నారని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయకుంటే రైతులకు అండగా నిలిచి పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని, రైతుల పక్షాన రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడేమోనీ నర్సింలు, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రాంప్రసాద్, మాజీ ఎంపీపీ శ్రీనయ్య, కోఆప్షన్ నెంబర్ ఎండి తాహెర్, మండల యూత్ ప్రెసిడెంట్ మెండే శీను, మూడా డైరెక్టర్ చెన్నయ్య,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటి ధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Friday 23-8-2024 Pages : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 122 Rs 6.00



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# Congress First Priority is Farmer's welfare

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- Loan waiver caused burden relief for farmers
- Farmers' welfare is Congress policy
- Congress action plan for irrigation expansion
- Main concentration on irrigation projects
- These projects gives guarantee for irrigation
- Food security with new hybrid varieties
- Loan waiver credit goes to Congress
- Ten years after also Congress implemented the loan waiver scheme
- BRS forget its promise on loan waiver
- Last ten years KCR indifferent towards his assurances
- Within four months after coming to power Congress fulfilled its promise
- BRS criticised that loan waiver is not possible for Congress
- Congress has shown its ability by waiving off the loans
- Congress once again proved its sincerity
- This caused eyesore for opponents
- BRS now wants to create flutter with its negative attitude
- It is playing number gambling to mislead the people
- It fell in putrid with the successful loan waiver
- BRS is in fear to be remain as morally depraved

## Hyderabad, Netidhatri:

Now the farmers in Telangana celebrating loan waiver which relieved them from the unbearable burden of loan. In 2014 when BRS came in to power assured farmers on waiving the loans up to Rs. 1lakh. But it failed to keep its promise and continue to conceal the farmers in its first tenure in power. During 2018 election with fear of antagonism from the farmers, BRS announced 'Raitubandhu'. At the same time it again gave its assurance to waive off farmers' loans up to Rs. 1lakh. Poor farmers relied on BRS and voted it to power. This time also KCR continued his playing of 'Gimmicks'. This five years tenure also nearer to end but there was no movement in KCR. When he sniff the pressure from all sides about loan waiver he finally announced to pay them in four instalments in which he didn't abide his promise. Then people came to final conclusion to bring down the BRS Government and voted against it by bringing Congress into power. Immediately after coming to power Revanth Reddy is in strong intention to waive off the loans of farmers as to keep his promise given during election campaign. Unfortunately circumstances were not in favour to implement. Immediately he compelled to announce 'Raitu Bharosa'. Out of six assurances given, free bus travel for women has been implemented so far. He also faced the pressure of implementing the remaining assurances given. In such circumstances Revanth Reddy announced that loan waiver will be implemented within 90 days. At that time Parliament elections announced. Election code remains hurdle for implementing the loan waiver scheme. In this period BRS wanted to take it as advantage and began its negative campaign on loan waiver. It went on vigorous campaign that it is highly impossible for Congress to implement this scheme. Even KCR also used harsh words against Congress regarding the non implementation of this assurance. Then Revanth Reddy gave strong appeal to people that he will keep his promise. Now the people relied on the words of Revanth Reddy and voted in favour of Congress in Parliament elections. Here one point must be keep in mind. During his past tenure period KCR failed to implement his promises given. This made the people to lost confidence on the words of KCR. This was the main reason for people to thrown out BRS in dust bin. Then Revanth Reddy gave assurance to people to implement this loan waiver scheme on 15th, August, which he kept his promise made to grow much more confidence among people on his government.

## Obstructions are common

When a government began to implement a big programme like loan waiver it is quite natural for it to face some obstructions. That same problem now arouse for Revanth Reddy government. Unfortunately this confusion is not caused by the present Government but with 'Dharani' that brought to implement by the BRS during its tenure. There were lot of allegations on 'Dharani' in which the details of land owners are not entered properly. This was the main cause for prevailing confusion on transfer of funds into the accounts of farmers. So it is not correct to put the blame of this present government. Whatever the blame game played by BRS boomerang and made it to stand in cross roads to face the criticisms from all sides. At present the government is able to remit the loan amount equivalent to three instalments in single attempt. BRS knows well all this problem and intentionally wanted to create confusion among the farmers. During its tenure BRS government promised to waive off up to Rs.1lakh loans but failed to implement. Now this present Government successfully kept its promise by waiving off loans in three stages. At first stage loans up to Rs.1lakh credited in the farmers' loan accounts. With this the loans taken up to one lakh waived off within one instalment. All such farmers get benefited. In the second stage Rs.1.5lakh loans cleared. With this, farmers those have taken loans in between Rs.1lakh and Rs.1.5lakh gets relieved from their loan burden. In the third stage government waived off Rs.2lakh loans. In this process the farmers who have loans in between Rs.1.5lakh and Rs.2lakh came out of their loan burden. Like that present Government systematically fulfilled its given promise. Here one thing we must observe that, all the loans are cleared in single instalment. The Government didn't pay them in two or three instalments. Like this Government successfully waived off Rs.31000 crore worth loans at a time. Such implementation in large scale never happened till now in the world. This is the achievement of Revanth Reddy Government. BRS wanted to play its trick politics here but all such attempts left in vain. In such large scale implementation there will be every possibility of mistakes to occur. The Government now made announcement that if any farmers left without getting this benefit, can apply immediately filling the required details. For this purpose Government gave some time to the farmers. Another important thing is that, Government latest announce made that it will clear above Rs.2lakh loans taken by farmers. This remains the greatest example that the government dedication towards the welfare of the farmers.

## Countrywide loan waiver in 2004

In 2004 then UPA government led by Congress implemented Rs.1lakh loan waiver throughout the country. At a time this scheme successfully implemented without any hesitation. This was also remains an achievement of Congress during its rule. Since NDA government came into power in 2014, BJP never bothered about the welfare of the farmers. It didn't implement any welfare scheme for the farmers. In Telangana BRS government had taken up the lift irrigation schemes like 'Kaleswaram' and kept aside the pending projects. With its policies spent crores of rupees in lavish manner. KCR didn't keep his promise of creating one lakh jobs to unemployed youth. 'Every house hold will get one job' this remains the unfulfilled promise of KCR during Telangana Movement. Double bed room apartment promise also not reached its goal. Up to Rs.1lakh loan waiver also left unfulfilled. Now BRS continued its propaganda that it is highly impossible for this government to implement this loan waiver scheme. At one stage Harish Rao challenged the government on this issue. Now after implementing this scheme, Revanth Government is demanding Harish resignation. Without any chance to escape Harish now has searching for ways to come out of this riddle. One thing is clear. BRS has no right to criticise the Congress government on loan waiver implantation.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
23-08-2024 శుక్రవారం

# వెల్ఫేర్ హాస్టల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడిఓ, ఎంఈఓ



హసన్ పర్తి / నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల ఎంపీడీవో మరియు ఎంఈఓ మండలంలో ని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ హనుమకొండ హాస్టల్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది తనిఖీలో భాగంగా కూర గాయలు, ఆహార పదార్థాలు, బియ్యం, వంట శాలను, పాఠశాల పరిశుభ్రతను, టాయిలె ట్స్, బాత్రూమ్స్, డ్రింకింగ్ వాటర్, ట్యాంక్స్ అన్ని తనిఖీ చేసి విద్యార్థుల అభిప్రాయాలు తీసుకొని సంతృప్తి చెందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె ప్రవీణ్ కుమార్ ఎంఈఓ ఈ రవీందర్, సిఆర్పిలు, పాఠశాల ప్రిన్సిపల్‌లు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ ప్యానెల్ అడ్వకేట్‌గా పోరెండ్ల నరసింహా రాములు



వరంగల్, నేటిధాత్రి (లీగల్):
ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులో పొరెండ్ల నరసింహా రాములు ను భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి. ఎస్. ఎన్.ఎల్) తమ ప్యానెల్ అడ్వకేట్ గా నియమించింది. హనుమకొండ జిల్లా హాసన్ పర్తి కి చెందిన ఆయన, గత 30 సం. ల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు లో సీనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. అయనను బి. ఎస్. ఎన్.ఎల్ ప్యానెల్ న్యాయవాదిగా ఆ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ లీగల్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ వారు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేసారు. ఇక నుండి నరసింహా రాములు గారు సంస్థ కు సంబంధించిన కేసుల ను జిల్లా కోర్టు లో బి.ఎస్.ఎన్.ఎల్ తరుపున వాదించనున్నారు. సీనియర్ న్యాయవాది అయిన పొరేండ్ల నరసింహా రాములు బి.ఎస్.ఎన్.ఎల్ సంస్థ తమ ప్యానెల్ న్యాయవాది గా నియమించడం పట్ల తోటి న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు మరియు పలువురు న్యాయవాదులు నరసింహ రాములు గారికి అభినందనలు తెలిపారు.





రుణమాఫీ కాని రైతులకోసం

# రణం చేస్తాం

- కాంగ్రెస్ చేసింది గోరంతా చెప్పేది కొండంత
- రైతు భరోసాను ఎగ్గొట్టి రుణమాఫీ పేరిట డ్రామా లాడుతున్నరు
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నేటిధాత్రి :
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశా ల మేరకు హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని అంబెడ్కర్ సెంటర్లో పరకాల,నడికూడా మండలాలకు చెందిన రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేలా కోట్లు,ఎస్ ఎల్ బి సి లో చెప్పింది 49 వేల 500 కోట్లు,కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900 కోట్లు,కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు.ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్లు 22 లక్షల రైతులకు మాత్రమే మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రుణమాఫీ చేశామని డ్యాన్సులు చేస్తున్నారని ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తున్నారని ఈ పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారని అదే తరహాలో రుణమాఫి కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీ చేసింది.మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు.ఈ ఒక్క మాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ,రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు.రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం,ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ,కొర్రీలు కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారు.రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు.రేపటి నుండి కాంగ్రెసోళ్లు ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి ఉన్నటుందన్నారు.అసలు ఈ ప్రభత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా లేదా ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. 2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాంమని స్థానిక ఎమ్మెల్యేకి నియోజకవర్గ రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే రుణమాఫీ చేయించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రైతు,సమన్వయ కమిటీ సభ్యులు,మార్కెట్ కమిటీ సభ్యులు, పట్టణ,మండల కమిటీ నాయకులు,మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు,మహిళ నాయకురాళ్లు,యూత్ నాయకులు,వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన సీఈఓ విద్యాలత

నాటుదాం - ఒక చెట్టు అమ్మ పేరు మీద



హసన్ పర్తి / నేటిధాత్రి :
ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్లాంట్ ఫర్ మదర్ నాటుదాం ఒక చెట్టు- అమ్మ పేరు మీదలో బాగంగా హాసన్ పర్తి మండలం, పెంబర్తి గ్రామంలో హనుమ కొండ జిల్లా, జిల్లా ప్రజా పరిషత్ సి ఇ ఓ విద్యాలత మొక్కలు నాటి నీరు పోశా రు. హాసన్ పర్తి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె ప్రవీణ్ కుమార్ ఎంపిఒ కె కరుణాకర్ రెడ్డి తో పాటు మండల ఏపిఓ విజయలక్ష్మి, పంచా యతీ కార్యదర్శి పి హేమలత, శివప్ర సాద్ టీ ఎ, వల్లాల నరేష్ ఎఫ్ ఏ, చాతల్ల సదానందం కారోబార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాటుదాం ఒకచెట్టు అమ్మపేరు మీద కార్యక్రమం

మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి నారాయణ,ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు



పరకాల, నేటిధాత్రి :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని ప్రతి గ్రామాలలో 50 మొక్కలకు తగ్గకుండా వారి అమ్మ పేరుమీద మొక్కలు నాటారు. కామారెడ్డి పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశా ల ఆవరణలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరుమీద కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ఆంజనేయులుతో కలసి మొక్కలు నాటా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పర్యావరణ సమతుల్యం లోపించడం వలన సకాలంలో వర్షాలు కురవడంతో ఉష్ణోగ్రతలు పెరగడం,ప్లేట్లేట్స్ తగ్గి రకరకాల రోగాల బారిన పడి మనుషులు పిట్టల్లా రాలిపోతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుమీద మొక్కలు నాటి వాటిని కాపాడాలని అన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి,ఉపాధ్యాయులు విద్యార్థులు,టెక్నికల్ అసిస్టెంట్ సుమలత,ఫీల్డ్ అసిస్టెంట్ ఈజియస్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యాపకుడు భూక్య భద్రుకు డాక్టరేట్ ప్రదానం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో సన్మానం



నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో పనిచేస్తున్న రసాయన శాస్త్ర అధ్యాపకులు భూక్య భద్రుకు రసాయనశాస్త్రంలో పరిశోధనకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. ఈ సందర్భం గా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో, డాక్టర్ భద్రు భూక్యను,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్, కళాశా ల అధ్యాపకులు,విద్యార్థులు ఘనంగా అభినందించారు. వరంగల్ జిల్లా పర్వత గిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన డాక్టర్ భద్రు, ప్రస్తుతం నర్సంపే ట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటాన మస్)లో రసాయన శాస్త్ర విభాగంలో సహాయక ఆచార్యులు (అసిస్టెంట్ ప్రొఫెసర్)గా పని చేస్తున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర ఆచా ర్యులు, డాక్టర్ జి.హనుమంతు పర్యవేక్షణ లో స్టడీస్ ఆన్ సింథసిస్ అండ్ బయో లాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ నావెల్ ఫ్యూజ్డ్ పిరిడీన్ హెటిరో సైకిల్స్ అండ్ డెవలప్ మెంట్ ఆఫ్ న్యూ సింథటిక్ మెథడాలజీస్ అనే అంశంపై, డాక్టర్ భద్రు తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈమేరకు విశ్వవిద్యాలయం ఇంచార్జ్ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ముస్తఫా డాక్టరేట్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందితో పాటు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, బంధుమిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో, భైరి సత్యనారాయణ, డాక్టర్ కందాల సత్యనారాయణ, ఎమ్.ఎమ్. కె.రహీముద్దీన్, డాక్టర్.రాంబాబు, ఎన్.కమలాకర్, డాక్టర్.ఎమ్.సోమయ్య, డాక్టర్.జె.రాజీరు, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డాక్టర్.డి.సంధ్య, డా.బి.గాయత్రి, ఆర్.రమేష్, బి.వీరన్న, నిజాము, బి.రమేష్, అనిత, కళాశాల కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్



పరకాల, నేటిధాత్రి :
సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం చంటి ముదిరాజ్‌కు నియామక పత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాల యాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చున్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ,అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,నంగునూరు మండల అధ్యక్షులు అశోక్ యాదవ్,గుండెల రాయుడు,బోదాస్ జగన్, ఎం.డి మున్న,జి.భాను ప్రసాద్, వెంకటేష్ యాదవ్,నమిండ్ల హరీష్,పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



నడికూడ, నేటిధాత్రి:
మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ సిపిఆర్ (కార్డియో ఫెల్మినరీ రిసోసియేషన్) పై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగించారు. కరోనా వచ్చి పోయిన సందర్భంలో ఇటీవల కాలంలో వయసుతో నిమిత్తం లేకుండా వస్తున్నటువంటి గుండె జబ్బుల పై వివరణ ఇస్తూ, హఠాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు చేసేటువంటి ప్రథమ చికిత్స సిపిఆర్ పై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్పించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు ప్రత్యక్షంగా నేర్చుకున్నటువంటి విషయాలను జీవితకాలం గుర్తుపెట్టుకొని సందర్భం వచ్చినప్పుడు ఉపయోగ పడుతుందనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. సిపిఆర్ చేసేటప్పుడు కొన్ని పద్ధతులు కూడా విద్యార్థులకు నేర్పించారు.

# వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా తీర్చిదిద్దాలి

- పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలి
- ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ తూర్పు, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దాలని అందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ ఏరియా పార్టీ జనరల్ బాడీ సమావేశం అన్నెబోయిన ప్రేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరం రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత విస్తరిస్తున్న నగరం అని గత ఎన్నికలు వచ్చిన హామీ ప్రకారం వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా ప్రకటించి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం వరంగల్ నగర ప్రజలను మోసం చేసిందని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెట్టి కాలం గడిపిందని అలాంటి మోసపూరిత హామీలకు పాల్పడకుండా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఈ క్రమంలో నగరంలో నిలువ నీడ కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని తలదాచుకుంటున్న ప్రతి పేదవాడికి ఇంటి స్థలం పట్టా ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలను అందించాలని కోరారు. అలాగే పేదల కాలనీలు మురికి వాడల అభివృద్ధికి నిధులు కేటాయించి ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలపై దృష్టి సారించి పర్యటనలు జరిపి ప్రభుత్వం యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్థానిక పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## ఎంసీపీఐ(యు) కాశిబుగ్గ ఏరియా కన్వీనర్‌గా పరిమళ గోవర్ధన్ రాజు..

కాశిబుగ్గ ఏరియా ఎంసిపిఐ(యు) కన్వీనర్ గా పరిమళ గోవర్ధన్ రాజును నియమిస్తున్నట్లు పార్టీ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు లోబడి ప్రజా సమస్యలపై దృష్టి సారించి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు.
ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,నగర నాయకులు ఐతం నాగేష్, స్థానిక నాయకులు అజయ్, పద్మ, శిరీష, దేవరాజు, ప్రభాకర్, రాజేందర్, అజయ్,అనూష తదితరులు పాల్గొన్నారు.

# దోమలమందు పిచికారి చేసి పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలి

వల్లబ్ నగర్ బీఆర్ఎస్ నాయకుడు బీరం నాగిరెడ్డి.



నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో పారిశుద్ధం లోపించి ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారని వల్లభ్ నగర్ మూడో వార్డు బీ పార్టీ నాయకులు బీరం నాగిరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు మనవి.. సీజనల్ వ్యాధుల లో భాగంగా విష జ్వరాల సోకి నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి,ప్రైవేట్ హాస్పిటల్ లో అల్లాడిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఎక్కడ చూసి నా చెత్తాచెదారం పేరుకుపోయి ప్రతి ఇంటిలో ఒకరికి జ్వరంతో నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో సీజనల్ వ్యాధులు అధికంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతీ వార్డులో దోమల మందు పిచికారి చేయాలని అలాగే పారిశుద్ధ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా. వార్డు పరిధిలో సంచరించి. ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు .రోడ్లకు ఇరువైపులా ఇంటి పరిసర ప్రాంతంలో. నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడ ర్ చల్లాలని, ప్రజలు. రోగాల బారిన పడకుం డా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేపీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మ ండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలెక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన




రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క లెక్కపెట్టుకున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్లు మా జగన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్తని మోదీ ప్రచారం చేసుకున్నారు.. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. 'ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి అధికారులు కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్లెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతు సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్ళ దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీని అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలను తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికి ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఈడి ముందు కాంగ్రెస్ ధర్నా విజయవంతం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైదరాబాద్ నగరంలోని ఈడీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ చేపట్టిన ధర్నా విజయవంతమయ్యింది. ఈ కార్యక్రమానికి సీడబ్ల్యూసీ మెంబర్ సల్మాన్ కుర్షిద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రధాని మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదని విమర్శించారు. అదానీని మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో మోడీ చేర్చారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. లేదంటే 14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలిచేదని పేర్కొన్నారు. మోడీని ఎవరు వ్యతిరేకిస్తే వాళ్లపై ఈడి దాడులు జరుగుతున్నాయని.. కానీ ఆదాని అక్రమాస్తులపై ఎందుకు విచారణ జరగడం లేదని ప్రశ్నించారు. సెబీ ఛైర్మన్‌ను వెంటనే విధుల నుంచి తప్పించాలని మరో మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. అదానీ ఆస్తులు అక్రమంగా పెంచడంపై




న్యాయవిచారణ జరగాలన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ జరిపించాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం దొంగ చాటున అదానీ గ్రూపును కాపాడుతుందన్నారు. సెబి ఛైర్మన్ కుటుంబసభ్యులకు అదాని గ్రూపులో వాటాలు ఉన్నాయని.. అలాంటి వారితోనే న్యాయ విచారణనకు ఆదేశిస్తే వాస్తవాలు ఎలా బయటకు వస్తాయని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్టు జేపీసీ వేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఆదాని మెగా కుంభకోణం పై విచారణ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో టీఆర్ఎస్ లేదు.. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడి ఆఫీస్ ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. గన్ పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏఐసీసీ
ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోమటి రెడ్డి మాట్లాడుతూ.. ఆదాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలన్నారు. సెబీ ఛైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలని తెలిపారు. దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో ఈ ఆందోళన చేపట్టామన్నారు. మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదన్నారు. అదానీ మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో చేర్చాడు మోడీ అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం.. లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారన్నారు.




టీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయన్నారు. లేదంటే 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలిచేదన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ లేదన్నారు. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందన్నారు. మన పోరాటం బీజేపీ తోటే అన్నారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సెబీ ఛైర్మన్ ని వెంటనే విధుల నుంచి తప్పించాలన్నారు. అదానీ ఆస్తులు అక్రమంగా పెంచడంపై న్యాయవిచారణ జరగాలన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ తో విచారణ జరిపించాలన్నారు. మోడీని ఎవరు వ్యతిరేకిస్తే వాళ్లపై ఈడి దాడులు జరుగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కానీ ఆదాని అక్రమాస్తులపై ఎందుకు విచారణ జరగడం లేదన్నారు.

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు.



'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నా యి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టా÷-గ్గ÷ట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిం దేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల పరస్పర రాళ్ళ డాడి

సూర్యాపేట,నేటిధాత్రి:
తిరుమలగిరిలో ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. బీఆర్ఎన్, కాంగ్రెన్ నేతలు రాళ్ళ డాడి చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. రుణమాఫీపై బీఆర్ఎస్ ధర్నా చేస్తుండగా.. వారికి కౌంటర్ గా సీఎం ఫ్లెక్సీకి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలను అడ్డుకున్నారు. మాట మాట పెరగడంతో ఇరు పార్టీ నేతలు దాడికి దిగారు. ఈ దాడితో పోలీసులు అప్రమత్తమయ్యారు. దాడులకు పాల్పడిన వారిని అక్కడి నుంచి చెదరగొట్టారు. మరికొందరిని అదుపులో తీసుకున్నారు. అయితే ఈనేవథ్యంలో తమ పార్టీ నేతలను పరామర్శించేందుకు జగదీష్ రెడ్డి బయలు దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు సూర్యాపేట జిల్లాలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని అడ్డుకున్నారు. తిరుమలగిరికి వెళ్లొద్దని జగదీష్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. శాంతి భద్రతల సమస్య వస్తుందని జగదీష్ రెడ్డికి పోలీసుల విజ్ఞప్తి చేశారు. పోలీసుల సమక్షంలోనే తమ పార్టీ కార్యకర్తల పై దాడి జరిగిందనీ జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో ధర్నా లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న తిరుమలగిరి బీఆర్ఎస్ శిబిరం పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నామన్నారు. రేవంత్ డైరెక్షన్ లోనే బీఆర్ఎస్ పై దాడులు జరుగుతున్నాయని



ఆరోపించారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. హామీల అమలు విఫలం కప్పిపుచ్చుకునేందుకే దాడులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మోసాలు బయటపడకుండా ఉండేందుకు హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల సమక్షంలోనే శిబిరాన్ని కూల్చివేశారు. కాంగ్రెసుతో కలిసి పోలీసులు పనిచేస్తిన్నట్లుగా ఉందన్నారు. రుణమాఫీ పై ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన లేదన్నారు. చెయ్యని రుణమాఫీకి కాంగ్రెస్ ప్రచారాలతో దంబాచారాలకు పోతుందన్నారు. రుణమాఫీ పై రైతులు స్వచ్ఛందంగా ఆందోళనలు చేస్తున్నారన్నారు. స్వయానా మంత్రులే పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని చెబుతున్నారని తెలిపారు. దాడులు చేసి రెచ్చగట్టాలని చూస్తున్నారన్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల కోసం అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతాంగానికి న్యాయం జరిగే వరకు ఎన్ని దాడులు చేసినా మా పోరాటం ఆగదన్నారు.

# స్వామీ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు

## యాదాద్రిలో పూజలు చేసిన హరీష్ రావు



**యాదగిరిగుట్ట,నేటిధాత్రి:**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు దర్శించుకున్నారు. రైతులకు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో ఆయన యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట ఇచ్చి తప్పినందుకు పరిహార పూజలు చేశారు. రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 'స్వామీ.. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు.. తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని' వేడుకున్నానన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆలేరు బయల్దేరారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులో నిర్వహించనున్న ధర్నాలో ఆయన పాల్గొంటారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగడి సునీత, బూడిద బిక్షమయ్య తదితరులు ఉన్నారు.



# బీఆర్ఎస్ హయాంలో రైతులకు సమస్యలు లేవు

**మహబూబ్‌నగర్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకి సకాలంలో రుణమాఫీ, రైతు బంధు, విత్తనాలు అదజేశాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా తప్పుడు హామీలను చూసి రైతులు మోసపోయారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ(ఒనీజీని లిజీతిల।స) చేయాలని తెలంగాణ కూడలిలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన హామీలని మరిచిందన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద వోట్లు పెట్టి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం రకరకాల ఆంక్షలు పెడుతూ కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసారని తెలిపారు. రుణమాఫీ కాలేదని.. రైతు బంధు రాలేదని.. కనీసం పిండి సంచులు కూడా అందటం లేదని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బ్యాంకుల వద్ద రైతులు ఆందోళన చేస్తుంటే తిన్నది అరుగాక చేస్తున్నారని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడుతున్నారని అనడం వారి అహంకారానికి నిదర్శమన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన చేస్తుంటే రాజకీయ దీక్షలు అంటున్నారు. పది ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలంగాణ అభివృద్ధి చేస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను వెన్నక్కి తీసుకుపోయే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా పోరాటం చేద్దామన్నారు. ఇచ్చిన హామీలు అమలు
చేసే వరకు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. రుణమాఫీతో రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు, చేసిన మాఫీకి, ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతన లేదని మండిపడ్డారు. కేసీఆర్‌ను నమ్మినంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు. కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు. రైతులే రుణమాఫీ మాట మారుస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు మెడలు వంచుతారన్నారు. రైతుల ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# రుణమాఫీపై నిజస్వరూపం బయటపడింది



**జనగామ,నేటిధాత్రి:**
రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని,మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాల ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఒట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయిందా? అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది?
రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తాం. ఆయన వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.
రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సో కాల్డ్ ప్రజాపాలనలో నాయకులు, జర్నలిస్టులపై దాడులు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గళాలను రేవంత్ సర్కారు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. తిరుమలగిరి పట్టణంలో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్ పిట్ట బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక, రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేసే దాకా పోరాటం కొనసాగిమని తెలిపారు. ఎక్కడిక్కడ నిలదీస్తామని చెప్పారు.

# బేషరతుగా రైతు రుణమాఫీ జరగాలి

**జనగాం,నేటిధాత్రి:**
రైతుల రుణమాఫీ విషయమై బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోంది. రైతులకు షరతులు లేకుండా పంట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు 2లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పలు సభల్లో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ 1లక్ష రూపాయలే రుణమాఫీ చేస్తే.. 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే 18వేల కోట్లు ఖర్చు కూడా కాలేదని పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కొండంత అని.. అమలు చేస్తున్నవి రవ్వంత అని ఎద్దేవా చేశారు.. పూటకో మాట చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. నేటికీ హరీష్ రాజీనామాపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని... దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మొదట రుణమాఫీకి 48వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి.. మరోసారి 31వేల కోట్లు చేస్తున్నాం అని చెప్పి.. 17వేల కోట్ల రుణమాఫీ చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారని పల్లా రాజేశ్వర రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు పక్కనబెట్టి తిట్ల పురాణం అందుకున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో జరిపిన మీటింగులో 17వేల కోట్లు బ్యాంకులకు పంపిస్తే కేవలం 7500 కోట్లు రుణమాఫీ చేసినం అని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసేందుకు అడ్డురాని ఆంక్షలు సన్నకారు రైతులకు రుణమాఫీ చేసేందుకు అడ్డు వస్తున్నాయా? అని నిలదీశారు. ÷ూష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలోనూ 30శాతంకి పైగా రుణమాఫీ కాలేదన్నారు. ఏ గ్రామంలోనైన కనీసం 60శాతం పైన రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ఏ సవాల్ కైనా సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, అధికారులకు ఏం రోగం వచ్చిందని జనగామ నియోజకవర్గంలోని ఏ ఒక్క చెరువును నింపడం లేదని పల్లా రాజేశ్వరరెడ్డి ప్రశ్నించారు. చెరువుల్లో నీరు లేక నార్లు ఎండిపోయి రైతన్నలు అరగోసలు పడుతున్నా ప్రభుత్వానికి సిగ్గు అనిపిస్తలేదన్నారు. అధికారులకు రెండు రోజుల టైం ఇస్తున్నామని.. రెండు రోజుల్లో చెరువులు నింపకపోతే రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించి చెరువులను నింపుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఒకటే పంట సాగు చేసే పోడు రైతులకు సైతం రెండు పంటలకు రైతు బంధు ఇచ్చామని పేర్కొన్నారు. ట్యాక్స్ పేయర్ల పేరుతో రైతు బంధు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులను రాజులుగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్లను చేస్తోందని పల్లా రాజేశ్వరరెడ్డి విమర్శించారు.

# అధికారులారా నాకు న్యాయం చేయండి అంటున్న రైతు

## రుణమాఫీ వచ్చిన సంతోషం ఎంతో సేపు లేదు అంటూ ఆవేదన

**నేటిదాత్రి, భీమదేవరపల్లి :**
తనకు వచ్చిన రుణమాఫీ డబ్బులను తిరిగి తీసుకున్న బ్యాంక్ అధికారులు అని నాకు న్యాయం చేయండి అంటూ హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు ఒడితల సతీష్ బాబు సమక్షంలో మీడియా ముందుకు వచ్చిన బాధితుడు.హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు సుర రవీందర్ %ం/శీ% సమ్మయ్య కు తెలంగాణ ప్రభుత్వం చేసిన రుణమాఫీలో భాగంగా 80 వేల రూపాయలు మాఫీ అయినట్టుగా తనకు మెసేజ్ రావడంతో బ్యాంక్ లో సంప్రదించగా తిరిగి తన డబ్బులు రిటర్న్ వెళ్లినట్టు తెలిపిన బ్యాంక్ అధికారులట. కారణం ఏంటి అని బాధితుడు ప్రశ్నించగా లోన్ డబ్బులు తిరిగి కట్టడంతో అలా జరిగింది అని తెలిపారట. అయితే లోన్ డబ్బులు 2024 మార్చిలో కట్టిన రవీందర్.



రుణమాఫీ చేసి మళ్ళీ డబ్బులు వెనక్కు తీసుకోవడం ఏంటి,నేను తిరిగి కట్టడమే చేసిన తప్పా,లిస్టులో నా పేరు వచ్చింది కానీ నాకు వచ్చిన డబ్బులు లాకున్నారు బ్యాంక్ వాళ్ళు అంటూ నాకు న్యాయం కావాలంటూ వాపోతున్న రైతు సుర రవీందర్.

# ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రుణ మాఫీ అమలు చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ,ధర్నా.



**నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :**
రాష్ట్రంలో రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ ఆదేశాలతో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి ధర్నా ప్రారంభం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్



నారాయణ గౌడ్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనుకకు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎండి పాషా, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, శ్రీదేవి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు క్లస్టర్ ఇన్చార్జులు మచ్చిక నరసయ్య, మోటూరి రవి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కుమ్మల కరుణాకర్ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, బాబు, పైసా ప్రవీణ్, ఆబోతు రాజు, రాయరాకుల సారంగం, రావుల సతీష్, పేరుమాండ్ల రవి, ప్రభాకర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, సురేష్,స్వామి, మేడిద శ్రీనివాస్, పట్టణ పార్టీ నాయకులు తోట సుదర్శన్, సాంబయ్య, పట్టణ యువజన సంఘం నాయకులు తరిగొప్పుల రణదీష్, పట్టణ సోషల్ మీడియా ఇన్చార్జ్ నల్ల రవీందర్, అన్ని గ్రామాల మాజీ సర్పంచులుజ్ మాజీ కౌన్సిలర్స్, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, పట్టణ నాయకులు అన్ని అనుబంధ సంఘాలు, వార్డు అధ్యక్షులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### దుగ్గొండి మండలం గిర్నిబావిలో భారీ ధర్నా..

ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం గిర్నిబావి కేంద్రంలో గల వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై ర్యాలీ చేపట్టి రాస్తారోకో ధర్నా నిర్వహించారు.మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 15 వేల ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కార్ల కోమల భద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు, ఎన్నారై,బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజకుమార్, క్లస్టర్ ఇంచార్జిలు కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, సంకేషి కమలాకర్, గుండెకారి రంగారావు, తోటకూరి రాజు, బొంపల్లి రజనీకర్ రెడ్డి, ఒడేటి తిరుపతిరెడ్డి ,తుమ్మలపెల్లి మహేందర్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే సంకల్పమే కాంగ్రెస్ లక్ష్యం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే సంకల్పమే నేటి ఈ ఎప్సెట్ మరియు నీట్ శిక్షణా తరగతులు ఏర్పాటు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల, మరియు యంవివిఎస్ జూనియర్ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఉచితంగా మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్షలకు శిక్షణ తరగతులను అందించాలనే లక్ష్యంతో తన సొంత నిధులతో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బాలుర జూనియర్ కళాశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో ఉచితంగా 200 మంది విద్యార్థులకు (బాలురు 100 , బాలికలు 100) అందించే శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎప్పుడూ చిన్నగా ఆలోచన చేయకూడదని, చిన్నగా ఆలోచన చేయడం ఒక పెద్ద నేరమని , కృషి పట్టుదల, ఆత్మస్థైర్యం ఉండాలని, మీరందరూ రానున్న రోజుల్లో రోల్ మోడల్ గా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సక్సెస్ ఒక్క రోజులో సాధ్యం కాదని, ఎంతో ప్రణాళికాబద్ధంగా సాగితేనే అది సాధ్యమవుతుందని, ఒక విద్యార్థి సంవత్సర కాలం నష్టపోతే జీవితకాలాన్ని విద్యార్థులు నష్టపోతారని అసెంబ్లీలో కూడా మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మన ముందే ఎందరో సక్సెస్ సాధించి రోల్ మోడల్స్‌గా ఎదిగిన వారు చాలా మంది ఉన్నారని అందులో మన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఒకరని , అందుకే 8,9,10 వ తరగతి లోనే మంచి లక్ష్యం నిర్ణయించుకుని మీరు కూడా రోల్ మోడల్ గా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మహబూబ్ నగర్ ప్రజలు పెద్ద మనసున్న వారని , ఎందరో సహకారంతో ఈ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రిషి జూనియర్ కళాశాల, ప్రతిభ జూనియర్ కళాశాల వారి సహకారంతో మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్స్ ను, అలాగే నిష్ణాతులైన అధ్యాపకులను కూడా ఈ కళాశాలల యాజమాన్యం ఈ శిక్షణ తరగతులను నిర్వహించుటకు సహకారం అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నా అని అన్నారు. తరగతి గదులను అధునాతనంగా రూపొందించుటకు సహకారంతో అందించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఆయన చెప్పారు. మేము అంతా కోరుకుంటున్నది మీరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అని, అందరికీ ఆదర్శంగా నిలిచి, మిమ్మల్ని మీ అక్క చెల్లెళ్ల మార్గదర్శకంగా తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్స్ ను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆవిష్కరించి విద్యార్థులకు ఉచితంగా అందించారు. తరువాత శిక్షణా తరగతులు నిర్వహించే తరగతి గదులను కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, డిఐఇఓ ఉమా మహేష్, ప్రిన్సిపాల్ భగవంతాచారి, కౌసర్ జహాన్, భీం రెడ్డి, రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటయ్య, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్రామయ్య , రాజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళలకు నెలకు 2500,లక్ష,తులం బంగారం, పక్కా ఇళ్లు ఏమయ్యాయి.
- పథకాలపై ఎమ్మెల్యే మాధవరెడ్డి స్పందించాలి.
- భాజపా పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ డిమాండ్.

**నర్సంపేట, నేటిధాత్రి :**
ఆరు గ్యారెంటీలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 8 నెలలు గడుస్తున్న కాని నర్సంపేట నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం కూడా అమలుకాలేదనికి భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ ఆరోపించారు.నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సమావేశంలో శీలం రాంబాబు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు 6 గ్యారంటీలో నర్సంపేట నియోజకవర్గంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు, తులం బంగారం అయిన ఏ ఒక్క పథకం కూడా అందించలేదని,ఆడబిడ్డల తల్లిదండ్రులు అప్పు చేసి పెళ్లి చేసి నెలల నుండి ఎదురుచూస్తున్నారని తెలిపారు. విద్యా దీవెన పథకం, నిరుపేద మహిళలకు పక్కా ఇల్లు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 వితంతు పింఛన్ పెంపు పథకం ప్రతి మహిళకు ఇంతవరకు నర్సంపేట నియోజకవర్గంలో పంపిణీ జరగలేదని పేర్కొన్నారు. తక్షణమే దీనిపై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించి అర్హులైన ప్రతి ఒక్క పెళ్లి జంటలకు చెక్కులు పంపిణీ చేసి వారి ఆర్థిక పురోగతికి తోడ్పటుగా కావాలని కోరారు.అలాగే అరు గ్యారంటీలో ప్రతీ పథకాలు వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నట్లు రాంబాబు గౌడ్ తెలియజేశారు.



# బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో రైతులకు మద్దతుగా, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నిండా ముంచిందని, నెరవేరులోని దొంగ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి గెలిచిన వెంటనే రుణమాఫీ చేస్తామని, ఎవరైనా రైతులు రుణాలు తీసుకోకపోతే వెంటనే వెళ్లి తెచ్చుకోండని, డిసెంబర్ 9వ తేదీన తొలి సంతకం రైతు రుణమాఫీ ఫైల్ పైనే పెడతానని ప్రగల్బాలు పలికి, ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మంగళపల్లి తిరుపతి, ముంజంపల్లి మురలీధర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ అర్బన్ అధ్యక్షుడు బుర్ర రాజు, నాయకులు మందల విద్యాసాగర్ రెడ్డి, పోలవేణి ప్రసాద్ యాదవ్, జాగరీ అజయ్ యాదవ్, బండారి రవి, సింగనవేణి చిరంజీవి, సానా సుధాకర్, మామిడి కుమార్ యాదవ్, దుండ్ర కుమార్ యాదవ్, ఎండి కరీం, దేవేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, టీబీజీకేస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య నలిగేటి రవి, యూత్ నాయకులు పూసల యుగేంద్ర చారి, రాకేష్, ప్రవీణ్, అశోక్, తిరుపతి, మహిళా నాయకులు తిరుతమ్మ, భాగ్య , ముష్కే పద్మ, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ హోంగార్డు దారుణ హత్య



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి :**
ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మాజీ హోంగార్డు మాటూరి విజయ్యు అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. కాగా ఈ హత్యకు భూ వివాదాలు కారణం అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఐ రేఖ అశోక్‌ను సన్మానించిన డీఎస్పి నాయకుడు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం మైలారం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం వచ్చినటువంటి గణపురం ఎస్సై రేఖ అశోక్‌ని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి కండె రవి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి ఎక్స్ జెడ్ పి టి సి ముత్యాల రాజయ్య ఎక్స్ సర్పంచులు చుక్క రవి పబ్బసదయ్య భూక్య సమ్మయ్య ఆర్ ఎం పి లు డాక్టర్ నగేష్ డాక్టర్ రమేష్ డాక్టర్ శ్రీధర్ నల్లని నర్సింగరావు యువకులు పబ్బ ప్రశాంత్ కండే సదయ్య శ్రీను భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 విజేతకు ఘన సన్మానం



**చందుర్తి, నేటిధాత్రి:**
మొన్నటి రోజు వెలువడిన గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించిన సుధీర్‌ను చందుర్తి మండలం కిష్టంపేట గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు గడ్డం సత్తయ్య-సుజాత దంపతుల కుమారుడు సుధీర్ ఇటీవల వెలువడిన నోటిఫికేషన్ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామస్తులు యువకుల్ని అభినందించి సన్మానించారు గ్రామస్తులు మాట్లాడుతూ.. సుధీర్ ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఆఫీసర్ గా ఎదగాలని అన్నారు.

# ఋణమాఫీ రైతులందరికీ వర్తింప చేయాలి

**శాయంపేట, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్

## మరిపెడ లో ఘనంగా వర్ధంతి వేడుకలు

**మరిపెడ, నేటిధాత్రి :**
అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్ అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గందశిరి రవి,మండల అధ్యక్షుడు సత్తార్ పాషా అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో షోయబుల్లాఖాన్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షోబుల్లాఖాన్ బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడు, నిర్భయ జర్నలిస్ట్,మత దురహంకారానికి వ్యతిరేకి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరవీరుడు జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. పెత్తనానికి వ్యతిరేకంగా నైజాం రజాకార్ల భూస్వాములకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ షోయబ్ అక్షరమే ఆయుధంగా ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఎన్నో బెదిరింపులు వచ్చినప్పటికీ భయపడకుండా ప్రజా చైతన్యం కోసం, హైదరాబాద్ విముక్తి కోసం అలుపెరుగని పోరు కొనసాగించారు. ప్రజాస్వామ్య కాంక్షతో పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల కోసం జర్నలిజం లోకి వచ్చి కలంతో అప్పటి పాలకులను ఉక్కిరిబిక్కిరి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ముద్దుబిడ్డ షోయబుల్లాఖాన్ నేటి తరాలకు తెలియజేసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గాడిపల్లి శ్రీశైలం,జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా,యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, జర్నలిస్టులు శ్రీనివాస్,వేణు,గోవర్ధన్,నాగేందర్,నాగరాజు,ఉపెందర్,సంజీవ్,శ్రీను,నాగరాజు, శ్రీకుమార్,వెంకటేశ్వర్లు,సతీష్,శ్రీశైలం,రవి,ప్రవీణ్,చారి, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



# పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా భీమారం మండల పరిధి పోలంపల్లిలోని పీర్ల్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు చేపట్టారు. గురువారం ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక బేటీ బచావో బేటీ పడావో పథకంలో భాగంగా మహిళల సంరక్షణపై పలు అంశాలను పేర్కొన్నారు. ఈ సందర్భంగా లిప్సిక మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి యాక్టు లింగ వివక్ష, లింగ సమానత్వం,బాల్య వివాహాల నిరోధక చట్టం,ఆన్లైన్ సేఫ్టీ,సైబర్ క్రైమ్, ఆడపిల్లల ప్రాముఖ్యత,మహిళా సాధికారత గురించి పలు అంశాలు తెలియజేశారు.మహిళ హెల్ప్లైన్ 1930,సఖి సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 181,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డిజిటల్ ఎడ్యుకేషన్,పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, పోక్సో ఆక్ట్,నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, హెల్ప్ లైన్ నెంబర్ల గురించి తెలియజేసి వాటి గురించి వివరించారు.కార్యక్రమంలో హెచ్ ఎం సుధాకర్,పాఠశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# వ్యవసాయ కళాశాలలో కోతి అన్నం తింటున్న దృశ్యం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం వ్యవసాయ కళాశాలలో కోతి అన్నం తింటున్న దృశ్యాలు వీడియో రికార్డు అవ్వడంతో సోషల్ మీడియాలో వైరల్ అయింది దీనిపై స్పందించిన వ్యవసాయ కళాశాల యజమాన్యం హాస్టల్లో విద్యార్థులందరూ భోజనం చేసిన తర్వాత మెయిన్ హాల్ తలుపు కొద్దిగా తెరిచి ఉండడం వల్ల కోతి లోపలికి వచ్చి మిగిలిపోయిన అన్నం ఉండటంవల్ల గిన్నెలో చేయి పెట్టిందని తర్వాత యజమాన్యం మిగిలిపోయిన అన్నం పడేసి శుభ్రపరచారని కోతులు రాకుండా పటిష్టమైన చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు




# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందర బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబింకర్ రాజన్న ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు రాస్తారోకో చేస్తూ ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ కాలంలో పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని కొందరికి రుణమాఫీ చేయడం జరుగుతుందని అందరి రైతులకు సాంకేతిక కారణాలు చూపిస్తూ రుణమాఫీ చేయడం లేదని తక్షణమే అందరి రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడంతో ఎక్కడికక్కడ భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోవడంజరిగింది ఇట్టి ధర్నా.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగల మానసరాజు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పాక్స్ చైర్మన్లు బండి దేవదాస్ కొండూరు భాస్కర్ గౌడ్ మాజీ ఎంపిటిసి కోడి అంతయ్య మాజీ సర్పంచ్ మాట్ల మధు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News


# రైతులపై కాంగ్రెస్ మోసపూరిత విధానాలు మానుకోవాలి

▶▶రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలి



**మరిపెడ నేటిదాత్రి:**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మీద బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో జాతీయ రహదారి మీద ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టారు, మాజీ మంత్రివర్యులు డోర్నకల్ మాజీ శాసనసభ్యుడు డిఎస్ రెడ్యానాయక్,మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. మొదటగా రైతు రుణమాఫీకి 49,500 కోట్లు అవసరం అని చెప్పి, మళ్లీ మాట మార్చి కేబినెట్లో 31 వేల కోట్లు సరిపోతాయని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17 వేల కోట్లు మాత్రమే అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు,రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అలాగే ఈ సందర్భంగా రైతులు పిలుపునిచ్చినటువంటి ధర్నాకు తాను మద్దతు తెలుపుతున్నానని తెలిపారు. ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉంది అన్నారు, డోర్నకల్ నియోజకవర్గం లో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందియ లేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది, వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అంది ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు మాజీ జెడ్పిటిసి శారదా రవీందర్, బాల్య మాణిక్యం,గడ్డం వెంకన్న,కాలు నాయక్,కొమ్ము నరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర్ రెడ్డి,గంధసిరి కృష్ణ,దుస నరసయ్య,బోడ భాస్కర్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రుణ మాఫీ అమలు చేయాలి

▶▶ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ,ధర్నా
▶▶సీఎం రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి
▶▶మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి.

**నల్లబెల్లి నేటిధాత్రి:**
ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో శనిగరం జాతీయ రహదారి 365 రోడ్డు పై ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 15 వేల ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,



క్లస్టర్ ఇన్చార్జిలు గండె శ్రీనివాస్ గుప్తా, శివాజీ, నాయకులు గండు శ్రీధ ర్, ఆకుల సాంబారావు, తక్కలపల్లి మోహన్ రావు, బట్టు సాంబయ్య, బోట్ల పవన్, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కరకగూడెం మండలంలో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభ




**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. నేటిధాత్రి:**
కరకగూడెం మండల కేంద్రంలో గురువారం టి జి ఎస్ ఆర్ టి సి మణుగూరు డిపో మేనేజర్, పి శ్యాం కుమార్ ఏర్పాటుచేసిన కార్గో సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌంటర్ పని చేయు వేళలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మీ పార్సిల్ లను బుక్ చేసుకోవచ్చని తెలియజేశారు. వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 7702720721 ను సంప్రదించవచ్చునని డీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ టీం లీడర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కే హరి వర్మ, ఆపరేషన్ టీం లీడర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్కే యం పాషా, కరకగూడెం లాజిస్టిక్స్ ఏజెంట్ ఏ నాగరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల కై ప్రభుత్వం పై పోరాటం చేద్దాం!

**కొత్తగూడ, నేటిధాత్రి:**
షెడ్యూల్ ఏరియా హక్కులు,చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ఆదివాసీలను విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో అభివృద్ధి పదం లో నడిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తూ అడవి బిడ్డల కు అన్యాయం చేస్తుందని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా ఆదివాసీల పట్ల ఎలాంటి పట్టింపు లేకపోయిందని అందుకే ఆదివాసీలు ప్రజా పోరాటలకు సిద్ధం కావాలని 2024 డియస్సి కోట ప్రకటించాలని 3ని అనుసరించి రిక్రూట్ మెంట్స్ జర్పాలి,ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ని నియమించాలి, ఐటీడీఏ లోని బ్యాగ్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ,ప్రత్యేకంగా ఏజెన్సీ డియస్సి ని ఏర్పాటు చేసి ఆదివాసీ



నిరుద్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తుడుందెబ్బ డిమాండ్ చేస్తుంది షెడ్యూల్ ప్రాంత హక్కుల అమల కోసం ఆదివాసీ ప్రజా సంఘాలు,ఆదివాసీ విద్యార్థి,ఉద్యోగ,మహిళా,సంఘాల ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి లో దశల వారీగా పోరాట కార్యాచరణ ను చేపట్టాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి,తుడుందెబ్బ రాష్ట్ర కో –కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు కార్యక్రమం లో సిద్దబోయిన సంజీవ్,అలెం జంపయ్య,కుంజ నర్సింగరావు మల్లెల సందీప్ సిద్దబోయిన లక్ష్మీనారాయణ ,పవన్,మునేష్ తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ లో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గ్రామ పంచాయితీ, మున్సిపల్, పంచాయితీ రాజ్, ఐసిడిఎస్ లు కలిసి సమన్వయం తో పని చేయాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# రాజన్న ఆలయంలో ఏసీబీ దాడులు



**వేములవాడ నేటిధాత్రి:**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సిఐలు తిరుపతి, కృష కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.ఆలయంలోని లడ్డు తయారీ, అమ్మకం గోదాం అన్నదాన సత్రం, ధర్మశాలలు, ఆడిట్ తదితర విభాగాల్లో అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఆలయంలోని పలు రికార్డులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. ఆలయంలోని వివిధ విభాగాల్లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు రికార్డులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు తనిఖీ రాత్రి వరకు కొనసాగనుంది.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు



**భద్రాచలం, నేటిధాత్రి:**
ప్రధాన ప్రతిపక్షం అయినా బిఆర్ఎస్ మరియు విపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తున్నాయిని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు (అబ్బులు ) విమర్శించారు ఈరోజు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఒక లక్ష రూపాయలు లోపు రుణమాఫీ చేస్తానని మాట తప్పిన బి ఆర్ ఎస్ పార్టీ రోడ్లపై బైఠ యించి రాస్తారోకోలు ధర్నాలు చేయడం హాస్యాపదంగా ఉంది అన్నారు మా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీకి. 31. వేలకోట్లతో అతి పెద్ద కార్యక్రమం తీసుకున్నప్పుడు రుణమాఫీలో అక్కడక్కడ చిన్నచిన్న అవంతరాలు ఏర్పడుతుంటాయి అలాంటి అవంతరాలు ఎదురు కావటానికి ప్రధాన కారణం గత ప్రభుత్వం తెచ్చిన ధరణి మూలంగా అనేక సమస్యలు ఎదురయ్యాయి అనేకమంది రైతుల మధ్య ధరణి చిచ్చు పెట్టింది కొత్త భూమి వివాదం పేరుతో ధరణి తప్పులతడక మూలంగానే ఈ రుణమాఫీలో సమస్యలు ఎదురయ్యే గాని లేదంటే పూర్తిస్థాయిలో ఏకకాలంలో రుణమాఫీ జరిగిపోయేవి కానీ బి ఆర్ ఎస్ పార్టీకి దానిపై అవగాహన లేక కాదు రైతులను గందరగోళానికి గురిచేయాలని చూస్తున్నారు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగానే మా ప్రభుత్వం రుణమాఫీకి కట్టుబడి ఉన్నా మని చెప్పుతూనే ఉంది కానీ బి ఆర్ఎస్ నేతలకు ఆ మాటలు చెవికెక్కటలేదు ఎవరికైనా రుణమాఫీ కానీ రైతులు వెంటనే వ్యవసాయ శాఖ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించడం జరిగింది దానికి కొంత గడువు ఇవ్వడం జరిగింది అదేవిధంగా రెండు లక్షల రూపాయలు పైబడిన వారికి కూడా రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది ఈ కార్యక్రమంలో కుంజా శ్రీనివాసరావు భద్రాచలం సేవాదాల అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి మండల సేవాదళ్ అధ్యక్షులు కొమ్ము రంజిత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకోడి చంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులుగడ్డం బాలాజీ కెల్లా శేఖరు లంక రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందించిన చిరు ఫ్యాన్స్



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ప్రైమరీ స్కూల్లో సినీ నటుడు మరియు మాజీ రాజ్యసభ సభ్యులు మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు సందర్భంగా ఇందారం గ్రామ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో 65 మంది విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందించారు. పులి మొగిలి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు పురస్కరించుకొని ఇలాంటి పుట్టినరోజులు ఘనంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో పులి మధునేష్,రాజు,లవన్,ప్రశాంత్ పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం సరికాదు

♦అర్హులైన రైతులకు రుణమాఫీ చేస్తాం
♦ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి నేటిధాత్రి:**రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు చేస్తుందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం తగదని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తామని చెప్పారు. పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేనివారు అధికారం కోల్పోయిన తర్వాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలల్లో ప్రజలు బీఆర్ఎస్ కు గుండు సున్నా వేశారని, ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో డబుల్ సున్నాలు వేస్తారని ఎద్దేవా చేశారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి మొత్తం మూడు విడతలతో ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకుని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ కూడా రుణమాఫీ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కౌన్సులర్లు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న జర్నలిస్ట్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా:రేగొండ మండల కేంద్రానికి చెందిన బండి లక్ష్మి అనారోగ్యంతో భూపాలపల్లిలోని వంద పడకల ఆస్పత్రికి రాగా సమీకృత కలెక్టరేట్ వద్ద బస్సు ఆపగా అక్కడదిగి ఓపికలేక స్పృహ తప్పి పడిపోయింది. సుమారు గంటకు పైగా అక్కడే పడి వున్నా...కలెక్టర్ కార్యాలయానికి వెళున్న సిబ్బంది ఎవరు పట్టించుకోకపోవడంతో అటుగా వెళుతున్న జర్నలిస్ట్ ఎడ్ల సంతోష్ ఆమెను గమనించారు. వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించి వంద పడకల ఆస్పత్రికి తరలించారు.అటుగా వెళుతున్న ప్రజలు శభాష్ జర్నలిస్ట్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆడబిడ్డ పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గడుగు కాశన్న కూతురు రూప వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అందించరు..ఐఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వెంకయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, వార్డ్ మెంబర్ రాజు, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు గ్రామస్తులు, భారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విద్యారంగంలోని మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాల హాస్టల్ లో కూడా ఎటువంటి మెనూ ప్రకారం భోజనము పెట్టకుండా నాణ్యమైన విద్యను కూడా అందించడం లేదు అని పేర్కొన్నారు.సంక్షేమ హాస్టల్ లో మహిళల ఆరోగ్యం కోసం భద్రత కోసం




ప్రత్యేకమైన వసతులను కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది అంతే కాకుండా నాటి ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉన్న ఫీజు రీంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. లేని పక్షంలో అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఎస్ యు ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంద సురేష్ ఐఎఫ్టియు రాష్ట్ర ఆర్గనైసింగ్ సీక్రెట్ చంద్రగిరి శంకర్ వికేసి పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి అంబాల అనిల్ కుమార్ ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల దేవరాజ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ రత్నం కాంతయ్య ఏబిఎస్ఎఫ్ నాయకులు నాగుల కళ్యాణ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# సమిష్టిగా గంజాయిని కమిషనరేట్ నుండి తరిమికొడుదాం

▶▶వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

**నర్సంపేట/వరంగల్ జిల్లా, నేటిధాత్రి:** ప్రజలు, పోలీసులు సమిష్టిగా కల్సి వరంగల్ కమిషనరేట్ నుండి గంజాయి మహమ్మారీని తరిమికొడుదామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా నియంత్రణతో పాటు గంజాయి విక్రయదారులు, వినియోగదారులను ఉక్కుపాదంతో అణిచివేయాలనే లక్ష్యంతో నూతనంగా 20మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ కంట్రోల్ టీం పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ పత్రికా ప్రకటన చేస్తూ దేశ భవిష్యత్తుయిన యువతను గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తూ, వారి కుటుంబాలను సమస్యల వలయంలోకి నెట్టివేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులు సైతం ఈ గంజాయి ఉచ్చుకు చిక్కికొని వారి భవిష్యత్తు అంధకారం చేసుకోవడంతో పాటు, వారి తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు గంజాయి లాంటి మత్తు పదార్థాల ద్వారా చిద్రమవుతున్నాయి. నేటి సమాజంలో ప్రమాదకారిగా మారిన గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టిడి చేయాలనే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, మరికొద్ది రిజర్వ్ సబ్%-%ఇన్స్పెక్టర్లు,ఇతర పోలీస్ సిబ్బందితో నూతనంగా డ్రగ్స్ కంట్రోల్ టీంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగం ఏర్పాటు చేసిన నెల రోజుల్లోనే ఈ ప్రత్యేక టీం ద్వారా సత్ఫలితాలు అందుతున్నాయి. ముఖ్యంగా ఈ విభాగం ప్రారంభంలో ఇచ్చిన 8712584473 ఫోన్ నంబర్ ద్వారా ప్రజలు స్వచ్చందంగా ముందుగా వచ్చి చిన్న మొత్తంలో గంజాయిని విక్రయిస్తున్న విక్రయదారులతో పాటు నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయిని సేవించే వారి వివరాలు పోలీసులకు సమాచా రం అందించడం ద్వారా గంజాయి కంట్రోల్ టీం అధ్వర్యంలో గంజాయి విక్రయదారులు, వినియోగదారులను అణిచివేసే ధోరణి ప్రారంభమయినది. ఈ విధంగా ప్రజలు ఇచ్చిన సమాచారంతో ఈ ముప్పై రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, వసతిగృ హాలు,కొచింగ్ సెంటర్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద ఈ ప్రత్యేక విభాగం నిఘా పెట్టింది. దీనితో చిన్న,చిన్న మొత్తాల్లో గంజాయిని ప్యాకేట్లుగా మార్చి యువతతో పాటు, చదువుకున్న విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కొంత వ్యక్తులు పక్క రాష్ట్రా నుండి గంజాయిని వివిధ మార్గాల్లో రహస్యంగా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళతో పాటు, గంజాయి సేవిస్తున్న వారిని సైతం పట్టుబడ్డారు. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేసి 33మంది గంజాయి విక్రయదారులను అరెస్టు చేయడం జరిగింది. వీరి నుండి పోలీసులు సుమారు మూడు లక్షల విలువగల 11 కిలోల గంజాయి, ఆరు ద్విచక్ర వాహనాలు, 44 సెల్ ఫోన్లు, ఒక ట్యాబ్, రెండు ల్యాప్ ట్యాప్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో 68 మంది గంజాయి సేవిస్తున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారిని కౌన్సిలింగ్ ఇచ్చి వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించబడ్డారు. యువత భవిష్యత్తును నాశనం చేసి వారిని మత్తుకు బానిసలు మార్చేందుకు ఇకనైనా ఎవరైన గంజాయి విక్రయాలకు పాల్పడితే వారిపై మరింత కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని. అలాగే గంజాయి సేవించే వారిపై చర్యలు తప్పవని, ఎవరైన గంజాయి విక్రయాలు, సేవిస్తున్న సమాచారం వుంటే తక్షణమే 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.






# విద్యార్థులున్న స్కూల్ బస్సుకు నిప్పు పెట్టేందుకు ఆందోళకారులు యత్నం

**పాట్నా, నేటిధాత్రి:**
భారత్ బంద్ సందర్భంగా విద్యార్థులున్న స్కూల్ బస్సుకు నిప్పు పెట్టేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. అయితే కాలుతున్న టైర్ మీదుగా ఆ స్కూల్ బస్సు వెళ్లింది. పిల్లలకు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వ్యతిరేకంగా బుధవారం దేశ వ్యాప్తంగా బంద్‌కు ఆ వర్గాలు పిలుపునిచ్చాయి. కాగా, పాట్నాలోని గోపాల్‌గంజ్ ప్రాంతంలో గందరగోళం నెలకొన్నది. విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సు అద్దాలను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. అలాగే స్కూల్ బస్సుకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించారు. బస్సును అడ్డుకుని కాలుతున్న టైర్‌ను వాహనం కిందకు నెట్టారు. అయితే స్కూల్ బస్సు ముందుకు వెళ్లడంతో అందులో ఉన్న పిల్లలకు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆందోళనకారుల తీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అప్పట్లో ఎన్ని గంటలో తెలుసా..?

**బీజింగ్, నేటిదాత్రి:**
రోజుకు ఎన్ని గంటలు అంటే ఠక్కున 24 గంటలు అని చిన్న పిల్లలు సైతం చెప్పేస్తారు. కానీ, ఒకప్పుడు ఈ లెక్క వేరేలా ఉండేదట. అవును, కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం భూమిపై ఒక రోజుకు 26 గంటలు ఉండేవట. చైనాలోని చెంగ్డూ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీకి చెందిన పరిశోధకులు జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. చంద్రుడి గురుత్వాకర్షణ భూభ్రమణంపై ప్రభావం చూపుతుందని, ఈ శక్తి తగ్గడం వల్ల భూభ్రమణ వేగం రెండు గంటల మేర పెరిగిందని తెలిపారు. 500 మిలియన్ ఏండ్ల నుంచి 650 మిలియన్ ఏండ్ల మధ్య సంభవించిన కేంబ్రియన్ పేలుడు, 280 మిలియన్ సంవత్సరాల నుంచి 340 మిలియన్ సంవత్సరాల మధ్య జరిగిన మరో పేలుడు వల్లనే రోజు నిడివి పెరిగిందని వీరు పేర్కొన్నారు. రోజు నిడివి, భూభ్రమణంపై హిమయనీనదాల కంటే అలల ప్రభావమే ఎక్కువ ఉంటున్నదని గుర్తించారు.

# కరెంటు కనెక్షన్ లేకుండానే రూ.44 వేల బిల్లు



**ముంబై, నేటిదాత్రి:**
కరెంటు కనెక్షన్ ఇవ్వకముందే రైతుకు భారీ బిల్లు పంపింది మహారాష్ట్ర విద్యుత్తు సరఫరా సంస్థ ఎంఎస్ఈబీ. దీనిపై రైతు ఫిర్యాదు చేయగా, బిల్లు రద్దు చేయకపోగా మరో రూ.11,750 చేర్చి కొత్త బిల్లు పంపించింది. అమరావతి జిల్లా అచల్‌పూర్ తాలూకాలోని కండ్లికి చెందిన అశోక్ వాశంకర్ అనే రైతు తన పొలంలో విద్యుత్తు కనెక్షన్ కోసం 2021 జూన్ 22, 2023 డిసెంబర్ 16న ఎంఎస్ఈబీకి దరఖాస్తు చేసుకున్నాడు. కనెక్షన్ ఇవ్వడానికి రూ.16,185 చెల్లించాలని ఈ సంస్థ రైతుకు కొటేషన్ ఇచ్చింది. ఈ మొత్తం చెల్లించినా విద్యుత్ కనెక్షన్ మాత్రం ఇవ్వలేదు. కానీ, రూ.44 వేల కరెంటు బిల్లు మాత్రం పంపించింది. ఈ బిల్లుపై ఫిర్యాదు చేయగా రూ.55,750తో కొత్త బిల్లు పంపింది. దీంతో రైతు దిక్కుతోచని స్థితిలో పడిపోయాడు.

# అయోధ్యలో సామూహిక అత్యాచారం

**అయోధ్య, నేటిధాత్రి:**
అయోధ్యలో రెండు నెలల క్రితం జరిగిన సామూహిక అత్యాచార ఘటన నిందితుడు మొయిద్ ఖాన్‌కు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఇవాళ బుల్డోజర్లతో కూల్చివేశారు. అతను సమాజ్‌వాదీ పార్టీకి చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి. జూలై 30వ తేదీన అయోధ్య పోలీసులు మొయిద్ ఖాన్‌ను అరెస్టుచేశారు. జిల్లాలోని పురకలందార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భదార్సా నగర్‌లో ఓ బేకరీ అతనికి ఉండేది. ఆ బేకరీలో పనిచేసే రాజూ ఖాన్‌తో కలిసి నిందితుడు 12 ఏళ్ల అమ్మాయిని రెండు నెలల క్రితం రేప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితురాలు గర్భవతి అని తేలడంతో.. ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇవాళ మధ్యాహ్నం 1.30 నిమిషాలకు భదార్సా పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్‌ను కూల్చివేశారు. ఆ షాపింగ్ కాంప్లెక్స్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నది. కూల్చివేతకు ముందు దాంట్లో ఓ బ్యాంక్‌ను ఆపరేట్ చేశారు. ప్రభుత్వ భూమిపై అక్రమంగా ఆ కాంప్లెక్స్‌ను నిర్మించినట్లు మెజిస్ట్రేట్ సోహెల్ ఏకే సైనీ తెలిపారు.




# చంద్రుడి ఉపరితలం మొత్తం శిలాద్రవ సముద్రమే

- ఒకప్పుడు ఉండేదని గుర్తించిన పరిశోధకులు
- చంద్రయాన్-3 డాటా అధ్యయనంతో వెల్లడి

**న్యూఢిల్లీ, నేటిదాత్రి:**
చంద్రుడి ఉపరితలం మొత్తం ఒకప్పుడు శిలాద్రవ సముద్రమే అనే వాదనను ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 డాటా సైతం ధ్రువీకరించింది. ఈ మేరకు అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రిసెర్చ్ ల్యాబొరేటరీతో పాటు పలు సంస్థలకు చెందిన అధ్యయనం వివరాలు 'నేచర్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. గతంలో నాసాకు చెందిన అపోలో, సోవియెట్ యూనియన్‌కు చెందిన లూనా చంద్రుడి నాడీమండల, మధ్య అక్షాంశ ప్రాంతాల నమూనాలను సేకరించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత చంద్రుడిపై ఒకప్పుడు శిలాద్రవం ఉండేదనే అభిప్రాయానికి శాస్త్రవేత్తలు వచ్చారు. అయితే, చంద్రయాన్-3లో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ మాత్రం చంద్రుడి దక్షిణ ధ్రువం నుంచి డాటాను పంపించింది. ఈ డాటాను అధ్యయనం చేసిన పరిశోధకులు దక్షిణ ధ్రువంపై కూడా శిలాద్రవమే ఉండేదని గుర్తించారు. అంతేకాదు, చంద్రుడి ఉపరితలం మొత్తం ఫెర్రోన్ అనార్థోసైట్(ఎఫ్ఏఎన్) అనే ఒకే రకమైన రాయితో ఏర్పడిందని సైతం పరిశోధకులు గుర్తించారు. శాస్త్రవేత్తల ఊహిస్తున్న దాని ప్రకారం.. రెండు ప్రోటోప్లానెట్లు ఢీకొనడం వల్ల చంద్రుడు ఏర్పడ్డాడు. ఫలితంగా చంద్రుడు చాలా వేడిగా మారిపోయాడని, వేడికి ఉపరితలం కరిగి శిలాద్రవ సముద్రంగా మారిందని పరిశోధకులు తెలిపారు.

## తొలి పునర్వినియోగ రాకెట్'రూమీ-1' ప్రయోగానికి సిద్ధం

చెన్నై, ఆగస్టు 21: భారత్ మొట్టమొదటి పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ 'రూమీ-1' ప్రయోగానికి సిద్ధమైంది. ఆగస్టు 24న చెన్నైకి సమీపంలోని 'మొబైల్ లాంచ్‌ప్యాడ్' నుంచి ఈ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపుతున్నట్టు తమిళనాడుకు చెందిన టెక్ కంపెనీ 'స్పేస్ జోన్ ఇండియా' సీఈవో ఆనంద్ మేగలింగం తాజాగా ప్రకటించారు. ఈ ప్రయోగంలో.. హైబ్రిడ్ రాకెట్ 'పేలోడ్' తిరిగి సముద్రంలో పడ్డాక దానిని సేకరించి, తిరిగి రాకెట్ ప్రయోగంలో ఉపయోగిస్తారు. పునర్వినియోగ రాకెట్‌లను అభివృద్ధి చేయటం, ఖర్చును తగ్గించటం 'రూమీ-1' ప్రయోగం లక్ష్యమని ఆయన తెలిపారు.



# రెడ్ మీట్‌తో మధుమేహ ముప్పు.. జర జాగ్రత్త!

**న్యూఢిల్లీ, నేటిదాత్రి:**
రెడ్ మీట్‌ను తినడం వల్ల టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని తాజా అధ్యయనంలో తేలింది. 20 దేశాల్లోని సుమారు 19 లక్షల మందిపై ఈ అధ్యయనం నిర్వహించారు. 50 గ్రాముల ప్రాసెస్డ్ మీట్‌ను అలవాటుగా తినడం వల్ల టైప్-2 మధుమేహం ముప్పు 15 శాతం పెరిగే అవకాశం ఉంటుందని, 100 గ్రాముల అన్‌ప్రాసెస్డ్ మీట్‌ను తింటే 10 శాతం వరకు, 100 గ్రాముల పౌల్ట్రీ వల్ల 8 శాతం వరకు ముప్పు పెరుగుతుందని తెలిపింది. ఈ అధ్యయన నివేదికను 'ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజీ' జర్నల్‌లో ప్రచురించారు. అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, మెక్సికో తదితర దేశాల పరిశోధకులు చెప్తున్న దాని ప్రకారం, ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సిఫారసు చేసిన పరిమాణం కన్నా ఎక్కువగా మాంసాన్ని తినడానికి, టైప్-2 డయాబెటిస్ సహా అసాంక్రమిక వ్యాధులు రావడానికి సంబంధం ఉన్నట్లు నిర్ధారణ అయింది. పదేండ్లపాటు జరిగిన ఈ అధ్యయనంలో 19,66,444 మంది పాల్గొన్నారు. వీరిలో 1 లక్ష మందికిపైగా టైప్-2 మధుమేహం బారినపడ్డారు. రోజూ 50 గ్రాముల ప్రాసెస్డ్ మీట్ తినేవారు దానికి బదులుగా 100 గ్రాముల అన్‌ప్రాసెస్డ్ రెడ్ మీట్ తినడం వల్ల టైప్-2 డయాబెటిస్ సగటున 7 శాతం తగ్గినట్లు వెల్లడైంది. రోజూ 50 గ్రాముల ప్రాసెస్డ్ మీట్‌కు బదులుగా 100 గ్రాముల పౌల్ట్రీని తినడం వల్ల ఈ వ్యాధి ముప్పు 10 శాతం తగ్గింది



# అమెరికాలో 90 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహం

**హూస్టన్, నేటిధాత్రి:** అమెరికాలోని టెక్సాస్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హూస్టన్ సమీపంలో ఆ మహావిగ్రహాన్ని ఆవిష్కరించారు. 90 ఫీట్ల ఎత్తైన ఆ విగ్రహం.. అమెరికా ఆధ్యాత్మిక, సాంస్కృతిక విపణిలో కొత్త మైలురాయి అవుతుందని పేర్కొన్నారు. హూస్టన్‌లో ఉన్న ఈ విగ్రహం.. ఎన్నో మైళ్ల దూరం నుంచి కనిపిస్తున్నది. అమెరికాలో ఉన్న మూడవ అతిపెద్ద విగ్రహంగా రికార్డు క్రియేట్ చేసింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ(151 ఫీట్లు), ఫ్లోరిడాలోని హల్లండేలా బీచ్‌లో పెగాసస్-డ్రాగన్(110 ఫీట్లు) విగ్రహం తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. సుగర్ ల్యాండ్‌లో ఉన్న అష్టలక్ష్మి ఆలయంలో హనుమాన్ మూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆగస్టు 15 నుంచి 18 వరకు జరిగిన ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో దీన్ని ఓపెన్ చేశారు. సీతా రాములను ఒక్కటి చేయడంలో హనుమంతుడు కీలక పాత్ర పోషించినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. శ్రీ చిన్న జీయర్ స్వామిజీ చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఓపెనింగ్ కార్యక్రమం సమయంలో హెలికాప్టర్ ద్వారా పువ్వులు, పవిత్ర జలాన్ని చల్లారు. హనుమంతుడి మెడలో 72 ఫీట్ల పూలమాలను వేశారు. అమెరికా ఆధ్యాత్మిక, సాంస్కృతిక జగత్తులో ఈ విగ్రహం ఓ మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు.



# రహస్య కెమెరాలతో నగ్న వీడియోల చిత్రీకరణ

- అమెరికాలో భారత డాక్టర్ అరెస్ట్



**వాషింగ్టన్, నేటిధాత్రి:**
అమెరికాలో ఉంటున్న భారత్‌కు చెందిన 40 ఏండ్ల డాక్టర్ లైంగిక అకృత్యాలు బయటపడటంతో అతడిని పోలీసులు అరెస్టుచేశారు. గత కొన్నేండ్లుగా వందలాది మహిళలు, చిన్నారుల నగ్న చిత్రాలు, వీడియోలు రహస్యంగా చిత్రీకరించాడు. భార్య ఫిర్యాదుతో అతడిని అక్లాండ్ పోలీసులు అరెస్ట్ చేశారు. భారత్‌కు చెందిన ఒయిమెయిర్ ఎజాజ్ వర్క్ వీసాపై 2011లో అమెరికా వెళ్లాడు. పలు దవాఖానలు, వైద్య సంస్థలలో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. తన దవాఖానకి వచ్చే పేషంట్ల చిత్రాలు, వీడియోలు తీయడానికి ఈ డాక్టర్ హాస్పిటల్ గదులలో, బట్టలు మార్చుకునే గదుల్లో, బాత్‌రూమ్‌ల్లో రహస్య కెమెరాలు అమర్చాడు. తన ఇంట్లో సైతం వీటిని ఏర్పాటు చేశాడు. ఆఖరికి రెండు ఏండ్ల పిల్లల నగ్న చిత్రాలను కూడా రికార్డు చేసినట్టు అక్లాండ్ కౌంటీ పోలీసులు చెప్పారు. అతడి నివాసం, హాస్పిటల్, ఇతర ప్రదేశాలలో తనిఖీలు చేపట్టి కంప్యూటర్లు, ఫోన్లు, 15 ఎక్స్‌టెర్నల్ డివైజ్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఒక హార్డ్ డ్రైవ్‌లోనే 13 వేల అభ్యంతరకర వీడియోలు ఉన్నాయి.

# ఇరాన్‌లో బస్సు బోల్తా

## 28 మంది పాకిస్థాన్ యాత్రికులు మృతి



ఇరాన్, నేటిదాత్రి: ఇరాన్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. పాకిస్థాన్ నుంచి యాత్రికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడింది ఈ ఘటనలో సుమారు 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. పాకిస్థాన్‌లోని దక్షిణ సింధ్ ప్రావిన్స్‌లో గల లర్కానా నగరానికి చెందిన సుమారు 53 మంది ఇరాన్‌కు షియా యాత్రకుబయల్దేరి వెళ్లారు. వీరు ప్రయాణిస్తున్న బస్సు సెంట్రల్ ఇరాన్ ప్రావిన్స్ యాజ్డ్ లో మంగళవారం రాత్రి అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 28 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారిని ఊటంకిస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ నివేదించింది. మరో 23 మంది గాయపడినట్లు పేర్కొంది. బస్సు బ్రేకింగ్ సిస్టమ్‌లో సాంకేతిక లోపం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నట్లు తెలిపింది. 'దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో 11 మంది మహిళలు, 17 మంది పురుషులు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఆరుగురు వ్యక్తులు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు' స్థానిక అధికారులు తెలిపారు. కాగా, ప్రస్తుతం ఇరాన్‌లోని కర్బలా గవర్నరేట్‌లో లక్షలాది మంది షియా ముస్లింలు అర్బయిన్ తీర్థయాత్రలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగానే పలు దేశాల యాత్రికులు అర్బయిన్ తీర్థయాత్ర కోసం ఇరాక్‌కు వెళుతున్నారు.

# భర్త నుంచి రూ. 6 లక్షలకుపైగా భరణం కోరిన మహిళ

**బెంగళూరు, నేటిధాత్రి:**
ఒక మహిళ తన భర్త నుంచి నెలకు రూ.6 లక్షలకుపైగా భరణం డిమాండ్ చేసింది. దీంతో న్యాయమూర్తి ఆ మహిళపై మండిపడ్డారు. కుటుంబ బాధ్యతలు లేని ఒంటరి మహిళకు అంత ఖర్చులు అవసరమా అని ప్రశ్నించారు. ఖర్చుల కోసం ఆమె సంపాదించుకోవాలి తప్ప భర్త కాదని అన్నారు. డిమాండ్లను సవరించకపోతే పిటిషన్ కొట్టివేస్తామని హెచ్చరించారు. రాధ మునుకుంట్ల అనే మహిళ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. హిందూ వివాహ చట్టం 1955లోని సెక్షన్ 24 ప్రకారం భర్త నుంచి నెలకు రూ.6,16,300 భరణం డిమాండ్ చేసింది. కాగా, ఆగస్ట్ 20న కోర్టులో విచారణ సందర్భంగా తన డిమాండ్లను సమర్థించుకునేందుకు ఆ మహిళ ప్రయత్నించింది. రాధ నెలవారీ ఖర్చుల వివరాలను ఆమె తరపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. దుస్తులు, షూ, బ్యాంగిల్స్, ఇతర ఉపకరణాల కోసం నెలకు రూ.15,000, ఆహారం కోసం నెలకు రూ. 60,000, మోకాళ్ల నొప్పులు, ఫిజియోథెరపీ, వైద్య ఖర్చుల కోసం నెలకు రూ.4 నుంచి రూ.5 లక్షలు ఇప్పించాలని కోర్టును కోరింది. మరోవైపు భర్త నుంచి నెలకు రూ.6 లక్షలకుపైగా భరణం కోరిన ఆ మహిళపై న్యాయమూర్తి మండిపడ్డారు. కుటుంబం, పిల్లల బాధ్యతలు లేని ఒంటరి మహిళకు అంత ఖర్చులు అవసరమా అని ప్రశ్నించారు. ప్రాథమిక అవసరాల కంటే విలాసవంతమైన కోరికలను ఆమె ప్రస్తావించినట్లుగా ఉందన్నారు. 'దయచేసి ఒక వ్యక్తికి అంత అవసరమని కోర్టుకు చెప్పకండి. నెలకు రూ. 6,16,300! ఎవరైనా ఇంత ఖర్చు చేస్తారా? తన కోసం ఖర్చు చేయడానికి ఆమెను సంపాదించనివ్వండి' అని ఆ మహిళ తరుపు న్యాయవాదితో అన్నారు. 'సెక్షన్ 24 ఉద్దేశం అది కాదు. భార్యతో వివాదం ఉన్న భర్తకు శిక్ష కాదు' అని వ్యాఖ్యానించారు. సహేతుకమైన మొత్తంతో రావాలని న్యాయమూర్తి సూచించారు. లేనిపక్షంలో ఆ మహిళ పిటిషన్‌ను కొట్టివేస్తామని హెచ్చరించారు.






# కంటెంట్‌ను బట్టే విజయం

'ప్రస్తుతం మంచి కంటెంట్ ఉంటే చిన్న సినిమాలు కూడా పెద్ద విజయాలను సాధిస్తున్నాయి. సినిమా చిన్నా పెద్దా అనే విషయం కంటే కంటెంటే ప్రధానం. తమిళంలో విజయవంతమైన ఈ చిత్రం తెలుగులో కూడా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది' అన్నారు రామ్‌గోపాల్‌వర్మ. హారర్ థ్రిల్లర్ 'డీమాంటీ కాలనీ-2' ఈ నెల 23న తెలుగులో విడుదలకానుంది. అరుల్‌నిధి, ప్రియా భవానీ శంకర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అజయ్ ఆర్ జ్ఞానముత్తు దర్శకుడు. బి.సురేష్ రెడ్డి, మానస రెడ్డి తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హారర్ కంటే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఆకట్టుకుంటాయని, తమిళంలో మాదిరిగానే తెలుగులో కూడా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత బి.సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సినిమాకు మరో రెండు భాగాలను తెరకెక్కించబోతున్నామని దర్శకుడు ఆర్.జ్ఞానముత్తు తెలిపారు.




# త్రిశూలంతో విశ్వంభర లుక్ వైరల్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. చిరంజీవి ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తున్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర. బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. నేడు చిరుకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ విశ్వంభర నుంచి కొత్త పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. అతీత శక్తులతో నిండిపోయిన త్రిశూలాన్ని చేతపట్టుకున్న చిరంజీవి లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ పర్యవేక్షణలో విశ్వంభరలో వచ్చే హై ఆక్టేన్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు మేకర్స్ తెలియజేశారని తెలిసిందే. యాక్షన్ సీక్వెన్స్ కోసం సెట్స్‌లోకి ఎంటరైన విజువల్స్ వీడియోను మేకర్స్ షేర్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.



# ప్రభాస్ కల్కి 2898 ఏడీ ఓటీటీ వెర్షన్‌లో ట్రిమ్ చేసిన సన్నివేశాలివే..!

గ్లోబర్ స్టార్ ప్రభాస్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం కల్కి 2898 ఏడీ. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీకి మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. వైజయంతీ మూవీస్ తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలై రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు చేసింది. కాగా ఇప్పుడు ఓటీటీ లవర్స్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో కూడా సందడి చేస్తోంది. కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండగా.. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ఓటీటీ వెర్షన్‌లో మాత్రం కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేశారని తాజా అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఇంతకీ ఓటీటీ వెర్షన్‌లో ఏ సన్నివేశాలకు కోత పెట్టారనేదానిపై ఓ లుక్కేస్తే..

ఓటీటీ వెర్షన్‌లో ట్రిమ్ చేసిన సన్నివేశాల్లో కొన్ని
ప్రభాస్ ఇంట్రడక్షన్‌తో సాగే ఇద్దరు భారీకాయులతో జరిగే ఫైట్ సీన్ తగ్గింపు
ముసలావిడ, విలన్ ప్రభాస్‌ను కప్పుగా రెఫర్ చేసే పార్టు తొలగింపు
ట టక్కర సాంగ్‌లో కొన్ని బీచ్ సన్నివేశాలు
మెరూన్ అవుట్‌ఫిట్‌లో ఉన్న ప్రభాస్‌ను కాలనీ సెక్యూరిటీ బయటకు పంపించే సీక్వెన్స్,
దీపికా పదుకొణె మందుతున్న సొరంగం గుండా వెళుతున్న ఇంటర్వెల్ సీన్..
ఇంటర్వెల్ కార్డ్ పూర్తిగా తొలగించారు.
ఓటీటీ ఎక్స్‌పీరియన్స్ కోసం డబ్బింగ్‌లో స్వల్ప మార్పులు

# ఇదే ట్రెండ్ కొనసాగాలి



'నా సినిమా వచ్చి మూడేళ్లయింది. ఇక నుంచి ఎక్కువ సినిమాలు చేస్తాను. 'పుష్ప-2' అద్భుతంగా రూపుదిద్దుకుంటున్నది. డిసెంబర్ 6న అస్సలు తగ్గేదేలే. ఇది మాత్రం ఫిక్స్' అన్నారు అల్లు అర్జున్. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన 'మారుతినగర్ సుబ్రమణ్యం' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రావు రమేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ కార్య దర్శకుడు. అంకిత్, రమ్య పసుపులేటి జంటగా నటించారు. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. ఈ చిత్రానికి అగ్ర దర్శకుడు సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నది. ఈ నెల 23న విడుదల కానున్నది. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'నాకు సుకుమార్‌గారు అంటే చాలా ఇష్టం. ఎంతిష్టమో మాటల్లో చెప్పలేను. తబితాగారు చాలా కంఫర్టబుల్ పొజిషన్‌లో ఉండి ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి ముందుకు రావడం అభినందనీయం. రావు రమేష్‌గారు నా మనసుకు నచ్చిన ఆర్టిస్టు. బద్రినాథ్ సినిమా టైంలోనే 'మీరు ఇండస్ట్రీని ఏలుతారు సర్' అని చెప్పా. ఈ మధ్య చిన్న సినిమాలకు ఆడియెన్స్ మంచి ఆదరణ కనబరుస్తున్నారు. ఇదే ట్రెండ్ కొనసాగాలని కోరుకుంటున్నా' అన్నారు. ఈ సినిమా చూసి బాగా నవ్వుకున్నానని, సినిమాల్లో బాగా పర్‌ఫార్మ్ చేసే వాళ్లను తాను పెద్ద హీరోగా చూస్తానని, తన దృష్టిలో రావు రమేష్‌గారు పెద్ద హీరోనే అని సుకుమార్ చెప్పారు. చిత్ర సమర్పకురాలు తబిత మాట్లాడుతూ 'ఈ సినిమా చూసినప్పుడు చక్కటి వినోదం, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో గొప్పగా అనిపించింది. ఇలాంటి మంచి సినిమా ప్రేక్షకులందరికి రీచ్ కావాలనే ఉద్దేశ్యంతో సమర్పకురాలిగా ఉండటానికి ముందుకొచ్చా' అని చెప్పింది.

# సోషల్‌మీడియాలో రికార్డులు సృష్టిస్తున్న తమన్నా ఐటెంసాంగ్



అగ్ర కథానాయికలు సైతం ఐటెమ్‌సాంగ్స్‌లో నర్తించడం ఇప్పుడు మామూలైపోయింది. వారి పాటలతో సినిమాకు కావాల్సినంత ప్రచారం వస్తుండటం, సదరు గీతాలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తుండటంతో టాప్ హీరోయిన్స్ ఐటెంసాంగ్స్‌లో నటించడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. తాజాగా హిందీ చిత్రం 'స్త్రీ-2'లో 'ఆజ్ కి రాత్' అంటూ అగ్ర నాయిక తమన్నా చేసిన ఐటెంసాంగ్ సోషల్‌మీడియాలో రికార్డులు సృష్టిస్తున్నది. ఈ స్పెషల్‌సాంగ్ సినిమాకు చాలా ప్లస్ అయిందని అంటున్నారు. ఈ పాటకు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఇప్పటికే పదకొండుకోట్ల వ్యూస్ లభించాయి. ఇటీవలకాలంలో ఓ ఐటెంసాంగ్‌కు లభించిన అత్యధిక వీక్షణలు ఇవేనని చెబుతున్నారు. ఐదు నిమిషాల నిడివిగల ఈ పాటకు తమన్నా రెండుకోట్లు పారితోషికం తీసుకుందని, ఇది కూడా ఓ రికార్డని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఈ పాటలో తమన్నా వేసిన స్టెప్పులు చాలా పాపులర్ అయ్యాయి. రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా నటించిన 'స్త్రీ-2' ఈ నెల 15న విడుదలై భారీ వసూళ్లతో దూసుకుపోతున్నది.

# పవన్‌కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్
## సెప్టెంబర్ 2న 'ఓజీ' ట్రైలర్.



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పాలనాపరమైన విధులతో బిజీగా ఉండటంతో పవన్‌కల్యాణ్ తాజా చిత్రాలు ఓజీ, ఉస్తాద్ భగత్‌సింగ్, హరిహరవీరమల్లు షూటింగ్స్ అన్నీ వాయిదా పడ్డాయి. తాజాగా ఈ చిత్రాలను వరుసగా పూర్తి చేసేందుకు పవన్‌కల్యాణ్ సమాయత్తమవుతున్నారు. త్వరలో ఆయన 'హరిహర వీరమల్లు' షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నారు. ఈ నేపథ్యంలో 'ఓజీ' సినిమా అప్‌డేట్ గురించి అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను పవన్‌కల్యాణ్ జన్మదినమైన సెప్టెంబర్ 2న విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత డీవీవీ దానయ్య అధికారికంగా ప్రకటించారు. దీంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుడా పోయాయి. త్వరలో 'ఓజీ' షూటింగ్ కూడా మొదలుకానున్నట్లు తెలిసింది. ఇప్పటికే 60శాతం చిత్రీకరణ పూర్తయింది. వచ్చే నెలలో షూటింగ్‌ను పునఃప్రారంభిస్తారని, నాయకానాయికలు పవన్‌కల్యాణ్, ప్రియాంక మోహన్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారని సమాచారం. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా 'ఓజీ' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్లగ్లెసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హాలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# రంగంలోకి ట్రిబుల్ ఆర్‌లు!

ఆది నుంచి రెడ్డిలకు కంచుకోట.

14 సార్లు ఎన్నికలు జరిగితే 8 సార్లు రెడ్లే గెలిచారు. ఇప్పుడు ముగ్గురు అదే కోటా!

## ఖైరతాబాద్‌లో రసవత్తరంగా రాజకీయం.

## మూడు పార్టీల నుంచి ముగ్గురు రెడ్డీలు.

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive






దానం పై వేటు పక్కా?

దానం అనుకున్న దొక్కటీ అయినది ఒక్కటీ.

దానం స్థానం భర్తీ ఎవరు చేస్తారు?

## ఖైరతాబాద్ ఉప ఎన్నిక పక్కా!

అభ్యర్థుల ఎంపిక జరిగిపోయింది!

- బీఆర్ఎస్ నుంచి మన్నె గోవర్ధన్ రెడ్డి.
- కాంగ్రెస్ నుంచి డాక్టర్. రోహిన్ రెడ్డి
- బీజేపి నుంచి ఇంద్రసేన్ రెడ్డి

రాజకీయం అప్పుడే మొదలైంది.

ఖైరతాబాద్ ను ఎవరు ఏలుతారు?

# ఖైరతాబాద్ కొత్త బాద్‌షా ఎవరు?

ముగ్గురు రెడ్డిల మధ్య రసవత్తరపోరు జరగనుంది.

ముగ్గురికి పార్టీల పరంగా ఎదురులేదు.

అసమ్మతి రాగాలు అసలే లేవు.

- ఉద్యమ నేపథ్యం మన్నె సొంతం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రోహిన్ రెడ్డికి సాన్నిహిత్యం.
- బీజేపిలో పెద్దలందరికీ ఇంద్రసేన్ రెడ్డి ఇష్టం.

- మన్నెకు సానుభూతి కలిసొచ్చే అంశమా?
- అధికార కాంగ్రెస్ కు అనుకూలమా?
- ఇంద్రసేన్నకు బీజేపి బలం సరిపోయేనా!
- తెలుగు దేశం, జనసేన ఇంద్రసేన్‌కు తోడు నిలిచేనా!

హైదరాబాద్,నేటిధాత్రి:

ఆదిపత్య రాజకీయాల కోసం పాకులాడే ఒక నాయకుడి వ్యవహార శైలి వల్ల పార్టీలు ఎన్ని ఇబ్బందులకు గురయ్యాయో...ఆ నాయకుడి మూలంగా రాజకీయాలు ఎలా భ్రష్టుపడుతున్నాయో చెప్పడానికి చక్కని సాక్ష్యం ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను చూస్తే అర్థమౌతుంది. ఆయన తన రాజకీయం స్వార్ధం కోసం ఏదైనా చేయగలడు. అది ఇంత కాలం చెల్లింది. కాని ఇక నుంచి చెల్లదని తేలిపోయింది. ఉద్యమ కాలంలో తెలంగాణను తీవ్రంగా వ్యతిరేకించినా, తర్వాత కాలంలో బిఆర్‌ఎస్ కూడా ఆయనను ఆదరించింది. కాని ఆయనకు ఆ కృతజ్ఞత వుండదని మరోసారి తేలిపోయింది. దానం నాగేందర్ వ్యవహారశైలి అందరికీ తెలిసిందే. ఎక్కడ అధికారముంటే అక్కడ వుండాలనుకుంటాడు. ఆయా రాజకీయ పార్టీల అండతో రాజకీయం చేస్తుంటాడు. పదవులు పొందుతుంటాడు. అయినా ఆ పార్టీల మీద ఆయన ఏనాడు పూర్తి స్థాయి కృతజ్ఞత ప్రదర్శించిన సందర్భం ఎక్కడా కనిపించదు. ఆయన రాజకీయ ఓనమాలు నేర్చిన కాంగ్రెస్ పార్టీని కూడా రెండుసార్లు కాదనుకున్నాడు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పంచన చేరాడు. 1999 ఎన్నికల్లో అనూహ్యమైన అవకాశం వచ్చిన దానం నాగేందర్ ఎమ్మెల్యే అయ్యారు. కాని రాజకీయ సమీకరణాల నేపధ్యంలో ఆయనకు 2004 ఎన్నికల్లో టికెట్ లభించలేదు. దాంతో ఆయన కాంగ్రెస్ వీడి తెలుగుదేశంలో చేరాడు. అప్పటికప్పుడు నామినేషన్ల చివరి రోజు తెలుగుదేశంపార్టీ భిఫామ్ ఇచ్చింది. ఆ కృతజ్ఞత ఆయనకు లేకుండా పోయింది. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి చెందడంతో వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. తన అనైతికను ప్రదర్శించాడు. తన అతివిశ్వాసంతో కొంప ముంచుకున్నాడు. తర్వాత 2009 ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి మంత్రి అయ్యారు. తెలంగాణ ఉద్యమాన్ని తుంచే ప్రయత్నం పలు సార్లు చేశారు. కేవలం మంత్రి పదవి కోసం తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రలు చేశాడు. 20014 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్‌ను వీడి బిఆర్‌ఎస్‌లో చేరాడు. తెలంగాణ వ్యతిరేకిగా ముద్ర పడిన దానంను బిఆర్‌ఎస్‌లోకి తీసుకున్నప్పుడు అందరూ వ్యతిరేకించారు. అయినా కేసిఆర్ వాటిని లెక్క చేయకుండా దానంకు ప్రాదాన్యతనిస్తూ వచ్చారు. 2018, 2024 ఎన్నికల్లో టికెట్ ఇచ్చి గెలిపించారు. అయినా దానం తీరు మారలేదు. ఆయన వివాదాలు ఆపలేదు. తాజాగా ఆయన కాంగ్రెస్‌లో చేరి, మళ్లీ తన పాత దానంను చూపించి రాజకీయం చేయాలనుకున్నాడు. కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు ఆయన పప్పులు ఉడకడంలేదు. గత శాసన సభ సమావేశాల్లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను నిండు అసెంబ్లీలో దానం తిట్ల దండకం అందుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనకేసుకొచ్చారు. కాని హైడ్రా విషయంలో దానం అనుసరిస్తున్న తీరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం వచ్చినట్లు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. దానం మీద అనర్హత వేటు వేస్తేనే ఈ తలనొప్పి తగ్గుతుందన భావిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఎట్టిపరిస్ధితుల్లోనూ దానం మీద వేటు పడే అవకాశం వుందని అర్ధమౌతోంది. దాంతో రాజకీయ పార్టీలు ఒక్కసారిగా అలెర్టు అయ్యాయి. నియోజకవర్గం మీద పట్టు సాదించే ప్రయత్నాలు మొదలు పెట్టాయి.

**ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎట్టిపరిస్ధితుల్లోనూ ఉప ఎన్నికలు రానున్న సంకేతాలు కనిపించడంతో బిఆర్‌ఎస్ తన స్ధానాన్ని నిలుపుకోవాలని చూస్తోంది.**

ఇప్పటికే ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, ఉద్యమ కారుడు మన్నె గోవర్ధన్‌రెడ్డికి ఆ పార్టీ అధినేత కేసిఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నియోజకవర్గం చూసుకొమ్మన్నారు. ఎప్పుడు ఉప ఎన్నిక వచ్చినా సిద్దంగా వుండమని మన్నెకు సూచించారు. దాంతో మన్నె గోవర్ధన్ రెడ్డి క్షేత్రస్ధాయిలో క్యాడర్‌ను కలుపుకుంటూ, ప్రజలను కలుసుకుంటూ తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. తెలంగాణ వచ్చిన తర్వాత ఖైరతాబాద్‌లో బిఆర్‌ఎస్ బలంగా వుంది. కాకపోతే 2014లో బిఆర్‌ఎస్ ఓటమిపాలైంది. తర్వాత రెండు ఎన్నికల్లోనూ బిఆర్‌ఎస్ గెలిచింది. అక్కడ మన్నెగోవర్ధన్ రెడ్డి బలమైన నాయకుడుగా వున్నారు. నిజానికి 2014లోనే మన్నె గోవర్ధన్‌రెడ్డికి టికెట్ ఇస్తే అప్పుడే గెలిచేవారు. కాని ఆయనకు ఇవ్వలేదు. తర్వాత కాలంలో దానం నాగేందర్ పార్టీలో చేరడంతో ఆయనకు టికెట్ ఇస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో దానంను పక్కన పెట్టి మన్నె గోవర్ధన్ రెడ్డికి టికెట్ ఇస్తారన్న ప్రచారం జోరుగానే సాగింది. కాని ఆఖరు నిమిషంలో మళ్లీ మన్నెకు నిరాశే మిగిలింది. హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల్లో మన్నె గోవర్ధన్ రెడ్డికి మంచి పేరుంది. పార్టీకి విదేయుడుగా మంచి గుర్తింపు వుంది. ప్రజల్లో కూడా మన్నె గోవర్ధన్‌రెడ్డికి మంచి నాయకుడన్న అభిప్రాయమే వుంది. ఖైరతాబాద్ బిఆర్‌ఎస్‌లో కార్యకర్తల బలం బాగానే వుంది. ఖైరతాబాద్‌కు తప్పకుండా ఉప ఎన్నిక వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తున్నదే. అందువల్ల ఆయన సులువుగానే గెలిచే అవకాశాలు లేకపోలేదు.

**ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాగూ దానం నాగేందర్‌కు టికెట్ ఇచ్చే అవకాశం వుండదు.**

ఆయనపై అనర్హత వేటు పడితే, కొన్ని సంవత్సరాల పాటు నిశేదం కూడా విధించే అవకాశం వుంది. అందువల్ల ఆ స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మంచి పేరున్న వైద్యుడు రోహిన్ రెడ్డికి కేటాయించినట్లే అంటున్నారు. నిజానికి గత ఎన్నికల్లోనే ఖైరతాబాద్ టికెట్ ఆయనకే అని ఆఖరు వరకు ప్రచారం జరిగింది. ఆఖరు నిమిషంలో ఆయనకు ఖైరతాబాద్ టికెట్ కాకుండా, అంబర్ పేట నుంచి పోటీ చేయించారు. అక్కడ కూడా ఆయన మంచి ఓట్లే సాధించారు. కాకపోతే ఆయన నివాసం ఖైరతాబాద్‌లో వుంటుంది. ప్రజల్లో గుర్తింపు కూడా ఇక్కడే ఎక్కువగా వుంది. ఉప ఎన్నికలో డాక్టర్. రోహిన్‌రెడ్డికి టికెట్ ఇస్తే గెలుపు ఖాయమన్నది తెలుస్తోంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆయన ప్రజలకు సుపరిచితుడు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వుంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా గుర్తింపు వుంది. ఒక వేళ ఉప ఎన్నిక వస్తే రాష్ట్ర యంత్రాంగమంతా అక్కడే వుంటుంది. అదికార పార్టీకి చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా చేసే ప్రచారం కలిసి వస్తుంది. సహజంగా ఉప ఎన్నికలంటే అదికారపార్టీకే ఎక్కువ విజయావకాశాలు వుంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా వుండే నేత రోహిన్‌రెడ్డి కావడం వల్ల ఖైరతాబాద్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తెచ్చే అవకాశం వుంటుంది. నియోజకవర్గంలో పెండింగ్ పనులే, కొత్త కొత్త అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టే అవకాశం వలిసి వస్తుంది. అందువల్ల ప్రజలు కూడా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపించే అవకాశం లేకపోలేదు.

**ఇక బీజేపి పార్టీ నుంచి ఆ పార్టీలో అందరికీ ఇష్టమైన నేత ఇంద్రసేన్ రెడ్డికి టికెట్ కేటాయించే అవకాశాలున్నట్లు పెద్దఎత్తున ప్రచారం జరగుతోంది.**

ఖైరతాబాద్‌లో బిజేపి కూడా బలంగా వుంది. 2014లో కూడా అక్కడి నుంచి బిజేపి ఎమ్మెల్యేగా చింతల రాంచంద్రారెడ్డి గెలుపొందారు. హైదరాబాద్‌లో మొదటి నుంచి బిజేపి బలంగానే వుంది. కాని ఇప్పుడు మరింత బలం పుంజుకున్నది. మరో వైపు బిజేపితోపాటు తెలుగుదేశం, జనసేనలు కలిసి కేంద్రంలో అధికారంలో వున్నాయి. ఖైరతాబాద్ ఉప ఎన్నిక వస్తే మాత్రం తప్పకుండా ఆ రెండు పార్టీలు బిజేపి మద్దతు పలికే అవకాశం వుంది. సహకరించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత శాసన సభ ఎన్నికల్లోనూ బిజేపి జనసేన కలిసి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా ఆ మూడు పార్టీలు కలిస్తే, ఖైరతాబాద్‌లో బిజేపి విజయం నల్లేరు మీద నడకే కావొచ్చు. గతంలో బిజేపి గెలిచిన సందర్భాలున్నాయి. బిజేపి, తెలుగుదేశం కలిసిన ప్రతి సందర్భంలోనూ హైదరాబాద్‌లో బిజేపి సీట్లు సాధించింది. 2014 ఎన్నికల్లో ఏకంగా ఐదు సీట్లు గెలిచిన సందర్భం కూడా వుంది. ఇప్పుడు కూడా జతకడితే ఖైరతాబాద్ సీటు బీజేపి ఖాతలోకి వెళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999